FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :110 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ బుధవారం- 10 -డిసెంబర్ - 2025

# టీటీడీ మాజీ ఉద్యోగి విదేశీ కరెన్సీ చోరీ చేసిన కేసు



## రూ.14 కోట్ల ఆస్తుల విరాళంతో
## కేసు రాజీపై ఆరోపణలు
## ఫిర్యాదుదారు అనుమానాస్పద
## మృతితో పెరిగిన కేసు తీవ్రత

తిరుపతి : తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ ద్వారా కుదిరిన రాజీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ ఈరోజు హైకోర్టుకు అదనపు నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని మిగతా..2లో

# పాక్‌లో చెక్‌పోస్ట్‌పై ఉగ్రదాడి.. ఆరుగురు సైనికులు మృతి

## పాక్-ఆఫ్ఘన్ సరిహద్దులో ఉద్రిక్తత
## కాల్పుల్లో ఆరుగురు సైనికులు మృతి, నలుగురికి గాయాలు
## ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చిన భద్రతా దళాలు




పాకిస్థాన్‌లోని వాయవ్య ప్రాంతంలో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం జిల్లాలో ఉన్న ఓ సెక్యూరిటీ చెక్‌పోస్ట్‌పై సాయుధుల బృందం దాడి చేసింది. నిన్న రాత్రి జరిగిన ఈ ఘటనలో ఆరుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురు గాయపడ్డారు. భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు జరిగాయని స్థానిక అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు కూడా హతమయ్యారని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. మిగతా..2లో

## భారీగా ఉద్యోగాలు వచ్చేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామన్న మంత్రి




- నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామని హామీ
- త్వరలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభిస్తామన్న మంత్రి
- భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని అన్నారు.

# ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థల భారీ ఒప్పందాలు
# రెండో రోజు రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడులు

- రెండోరోజు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2025
- బిజీబిజీగా గడుపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి
- పలు కంపెనీలతో ఎంవోయూలు




హైదరాబాద్: : తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్?రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. రెండోరోజు ఇప్పటివరకూ రూ.2,96,495 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్? వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్?, గ్రూప్? ప్రెసిడెంట్? రాకేశ్? స్వామి సమావేశం అయ్యారు. హైదరాబాద్?లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్?షా గోద్రెజ్? సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్?ఎంసీజీ, రియల్?ఎస్టేట్?, ఆయిల్?పామ్? విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి చూపిస్తుంది. మరోవైపు సుమధుర గ్రూప్?, టీసీసీఐ తైవాన్? గ్రూప్? తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. భారత్ బయోటెక్ రూ.1000 కోట్ల పెట్టుబడి : రాష్ట్రంలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్? సంస్థ ముందుకు వచ్చింది.

## ఇందిరమ్మ చీరలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు కొండా సురేఖ




- ★ ఇందిరమ్మ చీరలో వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మంత్రి
- ★ మహిళా మంత్రులు ఇందిరమ్మ చీరలు కట్టుకోవాలని సీఎం చెప్పారన్న మంత్రి
- ★ గోబెల్ సమ్మిట్ అంటూ బీఆర్ఎస్ చేసిన విమర్శలపై ఆగ్రహం

## చైనాలో అవినీతికి ఉరి.. రూ.1,300 కోట్ల లంచం తీసుకున్న అధికారికి మరణశిక్ష




- భారీ అవినీతి కేసులో మాజీ అధికారికి చైనాలో మరణశిక్ష
- అధ్యక్షుడు జిన్‌పింగ్ అవినీతి వ్యతిరేక చర్యల్లో భాగంగా కఠిన శిక్ష
- సుప్రీంకోర్టు తీర్పు తర్వాత మంగళవారం శిక్ష అమలు

# ఈసీ'ని కేంద్రం కబ్జా చేసింది
# ఆధిపత్యం చెలాయిస్తోంది

- లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు.



ఢిల్లీ: ఎన్నికల కమిషన్ (ఈసీ)ను కేంద్రం కబ్జా చేసిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్నారు. దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సంస్కరణల అంశంపై లోక్‌సభలో ఆయన ప్రసంగిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో వివరించారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? మిగతా..2లో

# అమిత్ షా వర్సెస్ ఖర్గే - వందేమాతరంపై
# రాజ్యసభలో మాటల యుద్ధం

- పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వందే మాతరంపై చర్చ
- రాజ్యసభలో అమిత్ షా, మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హెూంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు.

**వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదు!**

వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక, మిగతా..2లో

## ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసేకరణ




- రాజధాని ప్రాంతంలో ఏడీసీ వైస్ పర్సన్ లక్ష్మీపార్థసారథి, ఇంజనీర్లతో కలిసి ఆయన పర్యటించారు.
- పనుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని అధికారులకు సూచించారు.

# ప్రీ హెూల్డ్‌లోని అసైన్డ్ భూముల వివరాలు పునఃపరిశీలన

- రెవెన్యూశాఖపై అధికారులను ఆరా తీసిన సీఎం
- ఫ్రీ హెూల్డ్‌లో ఉంచిన అసైన్డ్ భూములు, రీ సర్వేలపై ప్రధానంగా సాగిన చర్చ, వేగవంతమైన ఆటోమ్యూటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచన




## నెహ్రూపై మోదీ వ్యాఖ్యలను ఖండించిన షర్మిల

- ★ మోదీ ఓ అభినవ బ్రిటీషర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు
- ★ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పూర్వీకుల పాత్రేమిటని ప్రశ్న
- ★ దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మోదీ మాటలున్నాయని ఎద్దేవా




## అమెరికాలో మంత్రి లోకేశ్ పర్యటన
## ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ

**ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి**

- అమెరికాలో మంత్రి లోకేశ్ పర్యటన
- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటమే లక్ష్యంగా వరుస భేటీలు




అమరావతి : అమెరికాలో మంత్రి నారా లోకేశ్? పర్యటిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటమే లక్ష్యంగా వివిధ సంస్థలతో లోకేశ్ వరుస భేటీలు నిర్వహించారు. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో మంత్రి లోకేశ్? భేటీ అయ్యారు. అమరావతిలో డిజైన్, ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్?తో భేటీ అయ్యారు.

ఆకాంక్ష
బుధవారం- 10 -డిసెంబర్ - 2025

మొదటి పేజి తరువాయి

## చైనాలో అవినీతికి ఉరి.. రూ.1,300 కోట్ల లంచం తీసుకున్న అధికారికి మరణశిక్ష

ఢిల్లీ : అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న చైనా ప్రభుత్వం, మరో ఉన్నతాధికారికి మరణశిక్ష అమలు చేసింది. ప్రభుత్వ ఆధీనంలోని అతిపెద్ద అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థకు చెందిన మాజీ ఎగ్జిక్యూటివ్‌ను ఈరోజు ఉరితీసినట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. సుమారు 156 మిలియన్ డాలర్లకు పైగా (భారత కరెన్సీలో దాదాపు రూ.1,300 కోట్లు) లంచం తీసుకున్నట్లు ఆయనపై ఆరోపణలు రుజువయ్యాయి. వివరాల్లోకి వెళితే, చైనా హువారోంగ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ మాజీ జనరల్ మేనేజర్ బాయ్ తియాన్‌హుయ్‌పై భారీ అవినీతి ఆరోపణలు వచ్చాయి. 2014 నుంచి 2018 మధ్య కాలంలో పలు ప్రాజెక్టుల కొనుగోలు, ఫైనాన్సింగ్ విషయాల్లో అనుకూలంగా వ్యవహరించినందుకు ఆయన భారీ మొత్తంలో లంచాలు స్వీకరించినట్లు తేలింది. ఈ కేసులో తియాన్జిన్‌లోని ఓ కోర్టు ఈ ఏడాది మే నెలలో అతనికి మరణశిక్ష విధించింది. సాధారణంగా చైనాలో అవినీతి కేసుల్లో మరణశిక్ష విధించినా, రెండేళ్ల తర్వాత దానిని యావజ్జీవ కారాగార శిక్షగా మారుస్తుంటారు. కానీ, బాయ్ తియాన్‌హుయ్ విషయంలో శిక్షను నేరుగా అమలు చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును ఆయన పైకోర్టులో అప్పీల్ చేసినప్పటికీ, అక్కడా వ్యతిరేకంగానే తీర్పు వచ్చింది. చివరికి దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం పీపుల్స్ కోర్టు కూడా ఈ తీర్పును సమీక్షించి, శిక్షను ఖరారు చేసింది. "బాయ్ చేసిన నేరాలు అత్యంత తీవ్రమైనవి. ఆయన తీసుకున్న లంచం చాలా పెద్ద మొత్తం. దీనివల్ల దేశానికి, ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లింది" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ సీసీటీవీ పేర్కొంది. మంగళవారం ఉదయం తియాన్జిన్‌లో కుటుంబ సభ్యులతో చివరిసారిగా భేటీ అయిన అనంతరం బాయ్ కి మరణశిక్షను అమలు చేశారు.

## ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసేకరణ

అమరావతి : రాజధాని అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసేకరణ ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టాణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. రాజధాని ప్రాంతంలో ఏడీసీ చైర్ పర్సన్ లక్ష్మీపార్థసారథి, ఇంజనీర్లతో కలిసి ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన నంతరం గుంటూరు చానల్ పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి వద్దకు వెళ్లారు. అక్కడ బ్రిడ్జి నిర్మాణ పనులను చూశారు. అదే విధంగా అమరావతి రాజధాని రైతుల ప్లాట్లలో జరుగుతున్న మౌలిక వసతులపై కల్పన పనులను పరిశీలించి.. పనుల స్థితిగతులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని అధికారులకు సూచించారు.

ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి..! సంస్థతో మంత్రి లోకేశ్ భేటీ

అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ త్వరలోనే మంగళగిరి రహదారికి సీడ్ యాక్సెస్ రహదారిని అనుసంధానం చేయనున్నామని తెలిపారు. రాజధాని పరిధిలో పార్కులు, నీటి రిజర్వాయర్లు, రహదారులు వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టబోతున్నామని వివరించారు. వాటన్నింటికీ భూములు అవసరం పడతాయన్నారు. ఆ అవసరాలకు అనుగుణంగా తదుపరి దశలో రైతుల నుంచి భూములను సేకరిస్తామన్నారు. అందుకు ప్రతి రైతు స్వచ్ఛందంగా సహకరించాలని మంత్రి కోరారు. ఇప్పటికే కొంత మేర లంక, అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరించామన్నారు. వచ్చే మంత్రి వర్గ సమావేశంలో పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం ఆ భూములను కూడా సేకరిస్తామన్నారు. 11, 8 జోన్లలో మినహా అమరావతి పరిధిలోని 29 గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి వివరించారు. 66 వేల ప్లాట్లలో కేవలం 7 వేల ప్లాట్లకు మాత్రమే ఇంకా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## నెహ్రూపై మోదీ వ్యాఖ్యలను ఖండించిన షర్మిల

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమరయోధులను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాసపాత్రుడైతే, మోదీ సిసలైన విశ్వాస ఘాతకుడని ఘాటుగా విమర్శించారు. స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్లు జైలు జీవితం గడిపిన నెహ్రూను, అదే స్వాతంత్ర్య ఫలాలతో 12 ఏళ్లుగా అధికారంలో ఉంటూ రాజభోగాలు అనుభవిస్తున్న మోదీ విమర్శించడం సిగ్గుచేటని షర్మిల అన్నారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మోదీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేతల పాత్రను ఆమె ప్రశ్నించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత తరం నేతలు ఎక్కడున్నారు? మత ఛాందసవాదులు ఎప్పుడైనా 'వందేమాతరం' అన్నారా? ఆర్ఎస్ఎస్ జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిందా? 2002 వరకు ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై జాతీయ జెండా ఎందుకు ఎగరలేదు?" అని షర్మిల నిలదీశారు. వివిధ వ్యవస్థలపై బీజేపీ అజమాయిషీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే నెహ్రూను దోషిగా చిత్రీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 'విభజించు - పాలించు' సిద్ధాంతంతో మోదీ ఓ అభినవ బ్రిటీషర్‌లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. జాతీయ గీతాన్ని, వందేమాతరం స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని షర్మిల స్పష్టం చేశారు.

## భారీగా ఉద్యోగాలు వచ్చేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామన్న మంత్రి

హైదరాబాద్ : హైదరాబాద్ నగరానికి నాల్గవ న్యూక్లియస్ (కేంద్రకం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ, భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని అన్నారు. దీనిని నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. సుమారు 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా దీనిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు అనుసంధానిస్తామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. జోన్ల వారీగా విభజించి, ప్రతి జోన్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయని మంత్రి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీలో విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని ఆయన అన్నారు. త్వరలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభిస్తామని తెలిపారు. దాదాపు 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరమ్మ చీరలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు కొండా సురేఖ

హైదరాబాద్: 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇందిరమ్మ చీరలో విచ్చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన ఇందిరమ్మ చీరను ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో నాణ్యత లేని చీరలను పంపిణీ చేసిందని ఆరోపించారు. వాటిని మహిళలు ధరించడానికి వీలులేని విధంగా ఉన్నాయని అన్నారు. తమ ప్రభుత్వం నాణ్యతతో కూడిన చీరలను అందించిందని, అందుకే మంత్రులు, మంత్రుల భార్యలు ఇందిరమ్మ చీరలు ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు. సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని తాను గ్లోబల్ సమ్మిట్‌కు ఈ చీరను ధరించి వచ్చానని అన్నారు. తమది ఇందిరమ్మ పాలన అని కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను గోబెల్ సమ్మిట్ అంటూ విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని అభివృద్ధిని తమ ప్రభుత్వం చేస్తుంటే జీర్ణించుకోలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సదస్సు ద్వారా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని, ఈ పెట్టుబడులను రేవంత్ రెడ్డి ఇంట్లోనే, మంత్రుల ఇళ్లలోనో దాచుకోబోమని అన్నారు. పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.

## టీటీడీ మాజీ ఉద్యోగి విదేశీ కరెన్సీ చోరీ చేసిన కేసు

ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. సీఐడీ సమర్పించిన నివేదికకు చెందిన మరో రెండు సెట్లను రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) కు సీల్డ్ కవర్‌లో ఇవ్వాలని ఆదేశించింది. ఈ నివేదికలను పరిశీలన నిమిత్తం తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీకి సూచించింది. లోక్ అదాలత్ అవార్డు చట్టబద్ధతపైనే ప్రధానంగా దృష్టి సారించిన న్యాయస్థానం, నివేదికను పరిశీలించాక తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. గత ఏడాది ఏప్రిల్‌లో టీటీడీ మాజీ ఉద్యోగి రవికుమార్ సుమారు 900 అమెరికన్ డాలర్ల విదేశీ కరెన్సీని చోరీ చేస్తూ పట్టుబడ్డారు. అయితే, 2023 సెప్టెంబర్‌లో ఈ కేసు అనూహ్యంగా లోక్ అదాలత్‌లో రాజీకి వచ్చింది. ఈ రాజీలో భాగంగా నిందితుడు రవికుమార్ రూ.14 కోట్ల విలువైన ఏడు ఆస్తులను టీటీడీకి విరాళంగా ఇచ్చారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ రాజీని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో న్యాయస్థానం సీఐడీ, ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు, ఈ కేసులో తొలుత ఫిర్యాదు చేసిన అప్పటి ఏవీఎస్ఓ సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మరణించడం కేసు తీవ్రతను మరింత పెంచింది.

## పాక్‌లో చెక్‌పోస్ట్‌పై ఉగ్రదాడి.. ఆరుగురు సైనికులు మృతి

ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు పాకిస్థాన్ తాలిబన్ (టీటీపీ) ప్రకటించింది. గత కొన్నేళ్లుగా పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో టీటీపీ దాడులు పెరిగాయి. వీరికి ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను కాబూల్ ఖండిస్తోంది. ఇది పాకిస్థాన్ అంతర్గత భద్రతా సమస్య అని స్పష్టం చేస్తోంది. ఇటీవలే ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఖతార్, టర్కీ, సౌదీ అరేబియా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు చల్లారడం లేదు. తరచూ కాల్పుల ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

## ఫ్రీ హోల్డ్‌లోని అసైన్డ్ భూముల వివరాలు పునఃపరిశీలన

మొదటి పేజి తరువాయి

అమరావతి : ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సహా 22ఏ, ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన అసైన్డ్ భూములు, రీ సర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. వేగవంతమైన ఆటోమ్యూటేషన్ ప్రక్రియ: గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ వరకు వచ్చిన గ్రీవెన్సులు 5,28,217 వచ్చాయని, వీటిలో 4,55,189 గ్రీవెన్సులు పరిష్కరించగా, పరిశీలనలో మరో 73,000 వేల వరకూ ఉన్నాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. పాలనా సంస్కరణలతో వేగవంతమైన ఆటోమ్యూటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 22ఏ జాబితా నుంచి తప్పించాలని కోరుతూ 6,846 దరఖాస్తులు దాఖలయ్యాయని చంద్రబాబు తెలిపారు. అసైన్డ్ భూముల పున:పరిశీలనకు ఆదేశాలు: ఎక్స్ సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు,



1954 కంటే ముందు అసైన్డ్ భూములు కలిగిన వాళ్ల భూములు 22ఏ నుంచి తొలగించారని సీఎం తెలిపారు. 6,693 గ్రామాల్లో పూర్తయిన రీసర్వే, వెబ్ ల్యాండ్ 2.0లో వివరాల నమోదు చేశారు. రీసర్వేలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా భూమి రికార్డుల అప్‌గ్రెడేషన్ చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాల పునః పరిశీలించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మొత్తం 2.77 కోట్ల కుల ధృవీకరణ పత్రాలు ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం స్టాంప్, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా 10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని అధికారులకు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 430 రియల్ ఎస్టేట్ వెంచర్లను గుర్తించి, ఆయా ప్లాట్లకు సంబంధించి యూజర్ ఫ్రెండ్లీ రిజిస్ట్రేషన్‌కు కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. దీంతో 15,570 రిజిస్ట్రేషన్లతో రూ.250 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నామని అధికారులకు సీఎం చంద్రబాబు వివరించారు. గతంలో: రెవెన్యూ శాఖలో ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించటం లేదని సీఎం చంద్రబాబు ఆక్షేపించారు. కలెక్టర్లు చూసేటటువంటి దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు. అంతేకాకుండా 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్?లైన్?లో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. మానువ్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి సైతం తీసుకువస్తామని చెప్పారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు సైతం ముందడుగు వేయాల్సిందిగా పిలుపునిచ్చారు. అవేర్ ద్వారా దాదాపు 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోందని గుర్తు చేశారు.

## అమెరికాలో మంత్రి లోకేశ్ పర్యటన - ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ

మొదటి పేజి తరువాయి

ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు. ప్రతినిధులతో వరుసగా 12 భేటీలు: అమెరికా పర్యటన రెండో రోజులో భాగంగా మంత్రి నారా లోకేశ్ వివిధ సంస్థల ప్రతినిధులతో వరుసగా 12 భేటీలు నిర్వహించారు. అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్?నర్ అరుణ్ కుమార్?తో శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన భేటీలో డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్?ను ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టి సారిస్తున్నట్లు అరుణ్ కుమార్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ఫౌండర్ సజన్ రాజ్ కురుప్, సీనియర్ పార్టనర్ ఇయాంగ్ కాపింగ్, ప్రముఖ అమెరికన్ ఫిల్మ్ డైరెక్టర్, స్క్రీన్ రైటర్ చిక్ రసెల్ తోనూ లోకేశ్ భేటీలు కొనసాగాయి. భారతదేశంలో తొలి ట్రాన్స్ మీడియా ఎంటర్ టైన్ మెంట్ సిటీ క్రియేటర్ ల్యాండ్ ను అమరావతిలో ఏర్పాటు చేయడానికి గత ఏడాది మే 4న క్రియేటివ్ ల్యాండ్ ఆసియా సంస్థ ఎంవోయూ కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను క్రియేటివ్ ఎకానమీ, టూరిజం, డిజిటల్ ఇన్నోవేషన్స్ లో గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని మంత్రి వారికి వివరించారు. ఇందులో భాగంగా అమరావతిలో ఏఐ-ఆధారిత వర్చువల్ స్టూడియోలు, లీనమయ్యే ఏఆర్?వీఆర్ థీమ్ పార్కులు, ప్రపంచ సహ ఉత్పత్తి సౌకర్యాలను ఏర్పాటు చేసి అత్యాధునిక ట్రాన్స్‌మీడియా నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. 1.5 లక్షల ఉద్యోగాలకు అవకాశం: గతంలో చేసుకున్న ఒప్పందం మేరకు క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ %-%అమరావతిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించి, లక్ష్యసాధనకు సహకారం అందించాలని కోరారు. ఆ ఎంవోయూ మేరకు 24 నెలల్లో ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని సంస్థ వ్యవస్థాపకుడు సజన్ రాజ్ కురుప్ తెలిపారు. అది పూర్తయితే రూ.10,000 కోట్ల వరకు పెట్టుబడులను ఆకర్షించడమేగాక, యువతకు 1.5 లక్షల ఉద్యోగాలు కల్పించే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న వర్మ: ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ కూనపునేనిని లోకేశ్? విజ్ఞప్తి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్?లు, ఆర్ అండ్ డీ సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని సూచించారు. స్కేలబుల్ సాస్? మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతోపాటు ఏపీలో ఎస్?ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా కోరారు. దానికి బదులిస్తూ ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని వర్మ తెలిపారు. ఎంటర్ టైన్ మెంట్ సాఫ్ట్ వేర్, 3డి డిజైన్, ఇంజనీరింగ్ రంగాల్లో పేరెన్నికగన్న ఆటో డెస్క్ సంస్థ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్, సీనియర్ డైరెక్టర్ అల్లిసన్ రోస్?తో లోకేశ్? భేటీ అయి అమరావతిలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. ప్రపంచంలోనే మొట్టమొదటగా బీఐఎం సాంకేతికతతో రూపుదిద్దుకుంటున్న రాజధాని నగరం అమరావతి అని లోకేశ్ ప్రతినిధులకు వివరించారు. సాంకేతిక సహకారమివ్వాలన్న లోకేశ్: ఆటోడెస్క్ ఇన్‌ఫ్రావర్క్స్, బీఐఎం 360ని ఉపయోగించి అమరావతిలో డిజిటల్ ట్విన్ ఏర్పాటుకు సహకరించాలని, డిజైన్?, ఇన్నోవేషన్ అకాడమీని ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా డిజిటల్ ఫ్యాబ్రికేషన్, సస్టయినబుల్ డిజైన్?లో సర్టిఫైడ్ శిక్షణ, ఫ్యాకల్టీ అభివృద్ధి, పరిశోధనలకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్?లోని తీర ప్రాంతంలో తుపానులను తట్టుకుని నిలబడేలా భవనాల నిర్మాణానికి అవసరమైన మాస్టర్ ప్లాన్ల రూపకల్పన కోసం ఆటోడెస్క్ సీఎఫ్?డీ (కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్) సాంకేతిక సహకారాన్ని అందించాల్సిందిగా లోకేశ్ కోరారు. ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్ హామీ ఇచ్చారు. క్లౌడ్ సెక్యూరిటీ సేవల్లో పేరెన్నికగన్న జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితోనూ లోకేశ్ భేటీ కొనసాగింది. డేటా సిటీగా అవతరిస్తున్న విశాఖలో ఏఐ క్లౌడ్ డేటా సెంటర్ మౌలిక సదుపాయాలకు ఉపయోగపడేలా సైబర్ సెక్యూరిటీ కోసం ఆర్ అండ్ డీ సెంటర్, డెవలప్?మెంట్ సెంటర్?ను ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ సహచర బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరి తెలిపారు.

## అమిత్ షా వర్సెస్ ఖర్గే - వందేమాతరంపై రాజ్యసభలో మాటల యుద్ధం

మొదటి పేజి తరువాయి

జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని అమిత్ షా తెలిపారు. ప్రత్యేక చర్చను బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని స్పష్టం చేశారు. బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బెంగాల్‌కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు. మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే" అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

ప్రతిపక్ష విమర్శలకు సమాధానం

ఈ చర్చను బెంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతిపక్షాలపై స్పందిస్తూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు" అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు: ఖర్గే విమర్శలు

ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికర్జున ఖర్గే ప్రభుత్వం, ముఖ్యంగా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "1921లో మహాత్మా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే" అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీ తరచూ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

లోక్‌సభలో 12 గంటలపాటు సాగిన చర్చ

వందే మాతరం 150 ఏళ్ల ప్రయాణంపై లోక్‌సభలో సోమవారం జరిగిన ప్రత్యేక చర్చ దాదాపు 12 గంటలు కొనసాగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని గీతం స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్రను వివరించారు. బీజేపీ, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం విమర్శలు చేసుకున్నప్పటికీ, గీతం దేశ చరిత్రలో ఉన్న ప్రాముఖ్యంపై అంగీకారం వ్యక్తమైంది.

వందే మాతరంఏ150 ఏళ్ల ప్రయాణం

1875 నవంబర్ 7న బంకిం చంద్ర చట్టోపాధ్యాయ గారు



బంగదర్శన్ పత్రికలో వందే మాతరంను మొదట ప్రచురించారు. అనంతరం 1882లో ఆయన రచించిన ఆనందమఠంలో ఈ గీతాన్ని చేర్చారు. రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి స్వరపరిచారు. స్వాతంత్ర్య సమరంలో వందే మాతరం ఒక నినాదంగా, దేశాన్ని ఏకం చేసిన శక్తిగా నిలిచింది. 2024 నవంబర్ 7న 150వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి. 18వ లోక్‌సభ 6వ సెషన్, రాజ్యసభ 269వ సెషన్‌లు డిసెంబర్ 1న ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19తో ముగియున్నాయి. ఈ నేపథ్యంలో వందే మాతరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రత్యేక చర్చలు జరిగాయి. దేశభక్తి భావనను పునరుద్ధరించేలా పార్లమెంటు వేదికగా జరిగిన ఈ చర్చ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది.

## ఈసీ'ని కేంద్రం కబ్జా చేసింది- ఆధిపత్యం చెలాయిస్తోంది

మొదటి పేజి తరువాయి

ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా?

**నరేంద్ర మోదీ షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలు!**

నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. దేశంలోని వ్యవస్థలన్నింటిపైనా ఆధిపత్యం చెలాయిస్తోందని మండిపడ్డారు. మహాత్మాగాంధీ హత్య తర్వాత దేశంలోని సంస్థాగత చట్టాన్ని స్వాధీనం చేసుకునే ప్రాజెక్ట్?ను ఆరెస్సెస్ చేపట్టిందని రాహుల్ అన్నారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్న రాహుల్, సమానత్వ భారతం కోసం తపించిన జాతిపితను హత్య చేశారని వ్యాఖ్యానించారు. దేశంలోని వైవిధ్యాన్ని ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందన్నారు. ఆర్ఎస్ఎస్‌కు నచ్చని నిజాలను క్రమానుగతంగా ప్రజలకు దూరం చేస్తున్నారని రాహుల్



ఆందోళన వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ ఒక్కొక్కటిగా అన్ని వ్యవస్థలను కబ్జా చేస్తోందన్నారు. దేశంలోని వ్యవస్థలన్నిటిపైనా ఆధిపత్యం చూపిస్తోందని విమర్శించారు.

**150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమే భారత్?**

ఈసీ, ఈడీ, సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను కేంద్రం కబ్జా చేసిందని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలను నిర్వహిస్తోందని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ గెలిచిన అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలోని అవకతవకలను బయటపెట్టామని రాహుల్ గాంధీ చెప్పారు. వారి స్వార్థం కోసం ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పించేలా కేంద్రం చట్టాలను తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు. పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధించిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ ఇప్పటి వరకు వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని పేర్కొన్నారు. హరియాణా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన మోడల్‌కు 23 ఓట్లు ఉన్న అంశాన్ని ఆయన మళ్లీ గుర్తు చేశారు. మన దేశం 150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమన్న రాహుల్, దాన్ని ఓట్లతో కలిపి అల్లారని చెప్పుకొచ్చారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య నాశనం కోసం ఈసీని బీజేపీ వాడుకుంటోందని, పథకం ప్రకారమే ఈసీ ఎంపిక ప్యానల్ నుంచి సీజేఐను తొలగించారని వివరించారు.

## ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థల భారీ ఒప్పందాలు - రెండో రోజు రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి

కాంట్రాక్ట్? రీసెర్చ్?, డెవలప్?మెంట్? అండ్? మ్యానుఫ్యాక్చరింగ్? ఆర్గనైజేషన్?(సీఆర్?డీఎంవో) నిర్మాణానికి రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో దీని ద్వారా 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటివరకూ రూ.2.96 లక్షల కోట్ల ఒప్పందాలు : తెలంగాణ రైజింగ్? గ్లోబల్? సమిట్?లో రెండోరోజు ఇప్పటివరకు రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సీఎం రేవంత్?రెడ్డి సమక్షంలో ఇలా పలు ఒప్పందాలు జరుగుతున్నాయి. తెలంగాణలో డెయిరీ విస్తరణ కోసం గోద్రెజ్? ఇండస్ట్రీస్? గ్రూప్? ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్? అండ్? అగ్రికల్చర్? ఆర్?డీ సెంటర్? కోసం ఫెర్టిస్? ఇండియాతో ఒక ఒప్పందం జరిగింది. రెండు దశల్లో రూ.2 వేల కోట్ల పెట్టుబడులను ఫెర్టిస్? ఇండియా పెట్టనుంది. ఫుడ్? అండ్? బేవరేజెస్? యూనిట్?-2 విస్తరణకు కేజేఎస్? ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్?-డ్రైడ్? కాఫీ ప్లాంట్? నిర్మాణానికి వింటేజ్? కాఫీ అండ్? బేవరేజెస్? ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్?రెడ్డిని అరబిందో, భారత్? బయోటెక్? ప్రతినిధులు కలిశారు. అలాగే హెటెరో, ఎంఎస్?ఎన్? ఫార్మా ప్రతినిధులు కలిశారు. ఈ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాయి.



**పలు ఒప్పందాల వివరాలు ఇవే :**

ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్ ఒప్పందం ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు క్రైన్స్ టెక్నాలజీ ఒప్పందం రూ.9 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వంతో జేసీకే ఇన్‌ఫ్రా ఒప్పందం మూడు దశల్లో ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా రూ.2,500 కోట్ల పెట్టుబడులు 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్విలోన్ నెక్సస్ ఒప్పందం హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌కు ఏజీపీ గ్రూప్ ఒప్పందం రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఏఐ-రెడీ డేటా పార్క్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్స్ యూనిట్లు ఏర్పాటు చేయనున్న హెటెరో గ్రూప్ రాష్ట్రంలో రూ.2 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న అరబిందో ఫార్మా పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యూల్స్ ఇండియా వ్యాక్సిన్, ఆర్అండ్‌డీ, సీడీఎంవో విస్తరణకు బయోలాజికల్-ఈ ఒప్పందం రెండోరోజు పర్యాటకరంగంలో రూ.11,395 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

# సంపాదకీయం

## పెళ్లినాటి ప్రమాణాలూ ప్రమాదాలూ

గతంలో ప్రేయసి వలలో పడి భార్యను చంపే భర్తల గురించే వినేవాళ్లం, పేపర్లలో చదివేవాళ్లం. ఇప్పుడు భార్యలు ఈ పోటీలో భర్తలను అందుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కనబడుతోంది. ప్రియుడితో కలిసి గూడుపుఠాణీ చేసి, ప్రీమెడిటేటెడ్, కోల్డ్ బ్లడెడ్ మర్డర్లు కూడా చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. జీవితాంతం కలిసి నడుస్తామంటూ పెళ్లి సమయంలో చేసిన ప్రమాణాలు ఏమై పోతున్నాయో తెలియటం లేదు. ప్రమాణాలు కేవలం నోటిమాటలుగా మిగిలిపోకుండా, ఆచరణలో కూడా చూపాలంటే సరైన ఆటిట్యూడ్ వుండాలి. 'ఈ నా వివాహాన్ని వర్కబుల్ చేస్తాను' అని దృఢంగా సంకల్పించుకోవాలి కూడా. దానికి అనుగుణంగా మరో ప్రమాణాన్ని కూడా చేరిస్తే మంచిదనిపిస్తోంది. భర్తలను భార్యలు చంపిస్తున్న కొన్ని సందర్భాల్లో పెళ్లికి ముందే ఈ ప్రీమెడిటేషన్ ప్రారంభమవుతోందని తెలుస్తోంది. ప్రియుడికి ఉద్యోగం, వేరేవాణ్ణి పెళ్లి చేసుకుని, వాణ్ణి ప్రియుడి ద్వారా చంపించి, ఆస్తికి వారసురాలై, తర్వాత ప్రియుణ్ణి పెళ్లాడి హాయిగా సెటిలైపోదామనే ప్లాన్లు కూడా వేస్తున్నారు. ఇలాంటి కేసుల్లో హనీమూన్‌లో హనీ కంటే పాయిజన్ పాలు ఎక్కువవుతోంది. ఇవి విన్నప్పుడు 'వీరికి తమ పెళ్లినాటి ప్రమాణాలు గుర్తుకురావా? లేక చిత్తశుద్ధి లేని ప్రమాణాలు చేస్తున్నారా?' అనే అనుమానం వస్తుంది. ఈ ప్రమాణాలన్నీ ఒకరికొకరు జీవితాంతం బద్ధులమై ఉంటామని, అచంచలమైన పరస్పర విశ్వాసాన్ని కలిగి ఉంటామనీ చెప్పిస్తాయి. క్రైస్తవ వివాహాల సమయంలో 'ఈ రోజు నుంచి, సుఖంలోనూ, దుఃఖంలోనూ, ఐశ్వర్యంలోనూ పేదరికంలోనూ, ఆరోగ్యంలోనూ అనారోగ్యంలోనూ %-% మృత్యువు మమ్మల్ని విడదీసేదాకా%-% కలిసే ఉంటాము' అని క్రైస్తవ దంపతులు ప్రమాణం చేస్తారు. హిందూ వివాహాల్లో తాళి కడుతూ 'నేను నీ మెడలో కడుతున్న ఈ మంగళసూత్రం నా జీవితానికి ఆధారం. నీవు నూరేళ్లు బతికి నన్ను కూడా బతికించు' అనే అర్థంలో 'మాంగల్యం తంతునానేనా, మమ జీవన హేతునా' మంత్రాన్ని పఠిస్తాడు. దీనికి గాను తన వంతుగా ఏం చేస్తాడో మరో మంత్రంతో చెప్తాడు'ధర్మేచ, అర్థేచ, కామేచ, మోక్షేచ... నాతి చరామి' అని. ధర్మంలో, ధనార్జనలో, కోరికలో, మోక్షంలో.. నిన్ను దాటి వెళ్లను. నీతోనే ఉంటాను' అని దాని అర్థం. జీవితానికి అతి ముఖ్యమైన ఈ నాలుగు పురుషార్థాలలోనూ కలిసి ఉంటానని చెప్పడం ఆజన్మాంత జీవన సహచర్యానికి నిర్వచనమే! ఆ తర్వాత ఇద్దరూ 'సప్తపది' పేర ఏడడుగులు కలిసి నడుస్తారు. ఒక్కొక్క అడుగుకూ ఒక్కొక్కటి చొప్పున వధువుకు వరుడు సూచనలు చేస్తాడు. 'నువ్వు నాకు పోషణ కలిగించాలి', 'నాకు శక్తి, ఉత్సాహాలను కలిగించాలి', 'కుటుంబానికి ఐశ్వర్యాన్ని తేవాలి', 'ఆనందాన్ని కలిగించాలి', 'సంతానాన్ని సమకూర్చాలి', 'అన్ని ఋతువులలోనూ మనం కలిసి జీవించాలి' (ఇక్కడ అన్ని ఋతువులు అనడంలో వసంతం నుంచి శిశిరం దాకా అనే కాదు, కలిమిలో లేమిలో, కష్టాల్లో సుఖాల్లో.. అనే భావం ఇమిడి ఉంది), చివరగా ఏడో అడుగులో చెప్తాడు%-% 'మన మధ్య శాశ్వతమైన స్నేహం ఉండాలి' అని. నిజానికి ఈ స్నేహమే వైవాహిక బంధాన్ని నిలిపి ఉంచుతుంది. స్నేహితులు మధ్యమధ్యలో వాదించుకుంటారు, కొట్లాడుకుంటారు. కానీ ఒకరంటే మరొకరికి గాఢమైన ఇష్టం ఉంటుంది. స్నేహానికి తైలం అనే అర్థం కూడా ఉంది. దాంపత్యజ్యోతి నిరంతరం వెలగాలంటే భార్యాభర్తల మధ్య ఈ స్నేహం చాలా ముఖ్యం. సంప్రదాయబద్ధంగా జరిగే పెళ్లిళ్లలో ఏదో రకంగా ప్రమాణాలు చేయిస్తూనే ఉన్నారు. కొంతకాలానికి పెళ్లిళ్లలో కలతలు రావడం, విడాకులు తీసుకోవడం... చివరకు పైన చెప్పిన హత్యాకాండల గురించి విన్నప్పుడు ఈ ప్రమాణాల ప్రామాణికత ఏమిటన్న సందేహం వస్తుంది. ఆనాటి బాసలు నీరసించడం, సడలిపోవడం క్రమేపీ జరుగుతోందనే సంగతిని మనం ఆకళింపు చేసుకోవాలి. చాలా సందర్భాల్లో భార్యాభర్తలకు ఒకరిపై మరొకరికి మోజు విరిగిపోవడం, విభేదాలు పొడచూపడం జరుగుతోంది. వీటిని కాలంతో పాటు వచ్చే మార్పులుగా అర్థం చేసుకోవాలి. తమాషా ఏమిటంటే పరిస్థితులు మారవు, కానీ వాటిని చూసే దృక్కోణంలో మాత్రం మార్పు వస్తుంది. ఒకప్పుడు ప్రేమతో, ఆరాధనతో నిండి తనను మంత్రముగ్ధుణ్ణి చేసిన భార్య అందమైన కళ్లే, కోపంతో పెద్దవై, నిప్పురవ్వలు కురిపించడం భర్తకు కలిగే అనుభవం. స్వీట్ నథింగ్స్‌తో తనను పులకింపచేసిన భర్త కంఠస్వరమే తన మాట చెల్లనప్పుడు చికాకుతో గర్జించడం భార్య నివ్వెరపోయే సందర్భం. భర్త వినే సంగీతం పెళ్లయిన కొత్తల్లో ఆహ్లాదకరంగా భావించిన భార్య, పోనుపోను దాన్ని వట్టి రొదగా కొట్టిపారేయడం కద్దు. భార్య తీసే కూనిరాగాలను ఒకప్పుడు శ్రావ్యంగా భావించిన భర్త తర్వాతి రోజుల్లో వాటినే ఖూనీరాగాలుగా భావించడం కాలమహిమ కాక మరేమిటి? ఈ కారణంగా భార్యాభర్తలిద్దరి ప్రవర్తనల్లోనూ మార్పులు వస్తాయి. చెవిలో గుసగుసలు, ముసిముసి నవ్వుల స్థానంలో పక్కింటి వాళ్లకు కూడా వినబడే స్థాయిలో అరుపులు, రంకెలుగా రూపాంతరం చెందుతాయి. ఇద్దరూ కలిసి ప్రేమగా ఏరికోరి కొన్న గాజు, పింగాణీ వస్తువులు నేల కూలి ముక్కలవుతాయి. గిన్నెలు సొట్టబడతాయి. ఒకప్పుడు అపురూపంగా దాచుకున్న ఉత్తరాలు, ఫొటోలు కోపావేశంలో చిరిగి ముక్కలవుతాయి. ఏదో ఒక స్థాయిలో ప్రతి జంటకూ ఇలాంటి అనుభవాలు ఉంటాయి. టాల్‌స్టాయ్ నుంచి గాంధీ దాకా గృహ కలహాలను ఎవరూ తప్పించుకోలేకపోయారు. కానీ పోట్లాడుకున్న వాళ్లందరూ విడిపోరు. 'పిల్లల కోసం కలిసి ఉంటున్నారు పాపం' అని బయటివాళ్లు అనుకోవచ్చు కానీ వాస్తవమేమిటంటే%-% వయస్సు, అనుభవం పెరుగుతున్న కొద్దీ, చాలా మంది దంపతులకు 'కలిసి బతకలేం, అలా అని విడిపోయీ బతకలేం' అనే అవగాహన కలుగుతుంది. విడిపోయీ బతకగలం

## వ్యవస్థ మారాలి... గుత్తాధిపత్యం పోవాలి!



ఇండిగో విమానాలు చెప్పాపెట్టకుండా నిలిచిపోవడం సాంకేతిక సమస్య కాదు. గుత్తాధిపత్యం సాధించడానికి ఒక ప్రైవేటు విమానయాన సంస్థకు అవకాశమిస్తే- అది సర్వీసులను నిలిపేసినప్పుడు యావద్దేశానికీ ఇబ్బందులు తప్పవనేందుకు ఇదొక హెచ్చరిక కూడా! మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలనుకుంటున్న ఇండియా- ఇకపై మరే సంస్థా ప్రయాణికుల సమయంతోనూ, డబ్బుతోనూ, భద్రతతోనూ ఆడుకోవడానికి వీల్లేకుండా నిబంధనలను కఠినతరం చేయాల్సిన అవసరాన్ని చాటిచెబుతోంది ఈ సంక్షోభం. గడిచిన కొద్దిరోజుల్లో చాలా ఇండిగో విమానాలు రద్దయ్యాయి. మరికొన్ని ఎడతెగని ఆలస్యంతో నడిచాయి. దాంతో లక్షలాది ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే చిక్కుకుపోయారు. ముఖ్యమైన కుటుంబ కార్యక్రమాలకు వెళ్లాల్సినవారు, వైద్యులను కలవాల్సినవారు, వ్యాపార సమావేశాలకూ పరీక్షలకూ హాజరు కావాల్సినవారు అక్కడే ఇరుక్కుపోయారు. పైలట్లకు తగినంత విశ్రాంతి ఇవ్వాలన్న నిబంధనలను ఇండిగో చెవికెక్కించుకోలేదు. కొత్తవారిని నియమించుకోకుండా, ఉన్నవారితోనే అత్యంత బిజీ షెడ్యూల్‌లో ఎడాపెడా విమానాలను నడుపుతోంది. ఇలాంటి తరుణంలోనే కొన్ని విమానాల్లో సాఫ్ట్‌వేర్ పనులు జరుగుతుండటం సమస్య తీవ్రతను పెంచింది. దేశ పౌరవిమానయాన రంగంలో 63శాతం వాటా కలిగిన ఇండిగో విమానాలు రద్దయితే, బాధిత ప్రయాణికులను గమ్యస్థానాలను చేర్చేంత సామర్థ్యం మిగతా సంస్థలకు లేదు. పైగా ఇలాంటి పరిస్థితుల్లో చాలా రూట్లలో టికెట్ల ధరలు అమాంతం పెరిగిపోయాయి. దాంతో ఇండిగో తప్ప తమకు మరో గత్యంతరం లేదన్న భావన సామాన్య ప్రయాణికుల్లో నాటుకుపోయింది.


### భద్రతను పణంగా పెడతారా?

మన పౌరవిమానయాన రంగం భారీ స్వప్నాలు, ఆకస్మిక పతనాల మధ్య ఊగిసలాడుతోంది. కొన్ని విమానయాన సంస్థలు మూతపడగా, మరికొన్ని దివాలా తీయడం ఇండిగో ఎదుగుదలకు దోహదపడింది. తక్కువ ఖర్చు, అధిక సామర్థ్యంతో పనిచేసే ఒకే రకమైన సాధారణ విమానాలను సమకూర్చుకుందా సంస్థ. పైగా చాలా తక్కువమంది సిబ్బందితో విమానాలను రోజంతా నడపడంపై దృష్టి పెట్టింది. దీనివల్ల ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడూ, నిబంధనలు మారినప్పుడూ ప్రయాణికుల భద్రత గాలిలో దీపమవుతోంది. అదే సమయంలో భారత్ కూడా- పొగమంచు, సాంకేతిక సమస్యలు, కొత్త భద్రతా నియమాలు వచ్చినప్పుడు సజావుగా ముందుకు సాగిపోయే పటిష్ఠ విమానయాన వ్యవస్థలను నిర్మించడంపై పెద్దగా దృష్టి పెట్టలేదు. పైలట్ల శిక్షణపైనా పెద్దగా వెచ్చించలేదు. ఆ పర్యవసానంగానే ఒక్క కంపెనీ తప్పుచేస్తే మొత్తం నెట్‌వర్క్ అతలాకుతలమయ్యే దుస్థితి దాపురించిందిప్పుడు! తాజా సంక్షోభ తీవ్రతను తగ్గించేందుకు ప్రభుత్వం నూతన పైలట్ విశ్రాంతి నిబంధనలను పాక్షికంగా సడలించింది. ఇండిగోపై కఠిన చర్యలు తీసుకుంటామంది. ఛార్జీల నియంత్రణకు ప్రయత్నించింది. బాధిత ప్రయాణికులకు డబ్బులను తిరిగివ్వాలని ఇండిగోను ఆదేశించింది. అయితే, ఇలా పైలట్ల విశ్రాంతి నిబంధనలను సడలించడం- పెద్ద కంపెనీలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నియమావళికి నీళ్లొదిలేయవచ్చనే తప్పుడు సందేశాన్నిస్తోంది. పైలట్లు అవిశ్రాంతంగా పనిచేస్తే అలసిపోతారని, దానివల్ల ప్రయాణికుల భద్రతకు ముప్పు ఉంటుందన్న హెచ్చరికలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. అత్యవసర సందర్భాల్లో మూడు చర్యలు చేపట్టాలి. ఒకటి- విమానాలు రద్దయినప్పుడూ, ఆలస్యంగా నడిచినప్పుడూ ప్రయాణికులు రిఫండ్, నష్టపరిహారం కోసం కౌంటర్ల దగ్గర క్యూల్లో నిలబడాల్సిన అగత్యంకానీ, కాల్ సెంటర్లకు ఫోన్ చేయాల్సిన అవసరంకానీ ఉండకుండా చూడాలి. డబ్బులు ఆటోమేటిక్‌గా ప్రయాణికుల ఖాతాల్లో జమచేయాలి. ఏ రోజైనా పరిమితికి మించి విమానాలు రద్దయితే, వెంటనే 'ఎమర్జెన్సీ కోడ్'ను అమలు చేయడం రెండోది. టికెట్ ధరలు పెరగకుండా చూడటం, అదనపు విమానాలను నడిపేందుకు ఇతర సంస్థలకు తక్షణమే అనుమతివ్వడంతో పాటు టికెట్ల జారీలో బాధిత ప్రయాణికులకు ముందు ప్రాధాన్యమిచ్చేలా ఈ కోడ్ ఉండాలి. మూడోది- సౌలభ్యం కోసమని పైలట్ల విశ్రాంతి నిబంధనలను ఎక్కువగా సడలించకూడదు. విమానయాన రంగంలో గుత్తాధిపత్య నివారణకు వచ్చే 2-5 సంవత్సరాల్లో ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి. రద్దీగా ఉండే మార్గాలు, పెద్ద విమానాశ్రయాల్లో బడా సంస్థలకే కాకుండా... చిన్న, కొత్త ఆపరేటర్లకూ అవకాశమివ్వాలి. జాతీయస్థాయిలో, లేదంటే ఏదైనా మార్గంలో నిర్ణీత పరిమితికి మించి వాటా సాధించిన సంస్థలు అదనపు పైలట్లనూ, విమానాలనూ సమకూర్చుకోవాలి. ఆకస్మిక పరిస్థితులను అవి ఎదుర్కొంటాయా అనేదీ ఎప్పటికప్పుడు పరీక్షించాలి. ప్రయాణికుల హక్కులను పరిరక్షించేందుకు చట్టపరమైన మార్పులు కూడా అత్యావశ్యకం. విమానయాన విధానం దేశార్థిక లక్ష్యానికీ, భౌగోళిక పరిమాణానికీ సరిపోయేదిగా ఉండటం ముఖ్యం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా జాతీయ సామర్థ్య ప్రణాళికను రూపొందించుకుని- ఒక పద్ధతి ప్రకారం విమానాశ్రయాల విస్తరణ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఆధునికీకరణ, విమానాల పెంపు, పైలట్ శిక్షణ చేపట్టాలి. నిజానికి, మన దగ్గర సుశిక్షితులైన పైలట్లు, ఇంజినీర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది అవసరం చాలానే ఉంది. కాబట్టి మరిన్ని శిక్షణ సంస్థలను నెలకొల్పాలి. ఒక స్వతంత్ర భద్రతా సంస్థ ద్వారా సిబ్బంది అలసట, షెడ్యూళ్లు, త్రుటిలో తప్పిన ప్రమాదాలు, అవాంతరాలను నిరంతరం పర్యవేక్షించాలి.

### పాఠాలు నేర్చుకోవాలి

విమానయాన చట్టం-1934, డీజీసీఏ నిబంధనల ప్రకారం విమాన సర్వీసుల రద్దు, జాప్యానికి ఆయా సంస్థలు ఛార్జీలను రిఫండ్ చేయడమో, ప్రత్యామ్నాయ విమానం నడపడమో చేయాలి. లేదంటే రూ.20వేల వరకు నష్టపరిహారాన్ని చెల్లించాలి. కానీ, నిబంధనలు కఠినంగా లేకపోవడం వల్ల ఎవరూ వాటిని పట్టించుకోవడంలేదు. ఈ పరిస్థితిని మార్చాలి. ఇండిగో సంక్షోభాన్ని ఒక దురదృష్టకర ఘటనగా చూస్తే- భారత్ నేర్చుకునేదేమీ ఉండదు సరికదా, మళ్లీ ఇలాంటి అగచాట్లే పునరావృతమవుతాయి. దీన్నుంచి పాఠం నేర్చుకుంటే- ప్రయాణికులను గౌరవించే, భద్రతతో రాజీపడని, గుత్తాధిపత్యానికి తావులేని బలమైన విమానయాన వ్యవస్థను నిర్మించుకోగలుగుతాం. ఇండిగో సంక్షోభాన్ని మౌలిక వసతుల నిర్వహణను మలుపుతిప్పేదీ ప్రయాణికులే కేంద్రంగా, సులభతరమైన నష్టపరిహార చెల్లింపులతో కూడిన సౌహార్ద్ర విమానయాన వాతావరణాన్ని కల్పించే సందర్భంగా చూడాలి. తద్వారా దేశార్థిక ఆశయాలకు అనుగుణమైన వాయు రవాణా వ్యవస్థ సమకూరుతుంది. గుత్తాధిపత్యం కలిగిన సంస్థకు వత్తాసు పలికితే మాత్రం- తదుపరి వైఫల్యం మరింత పెద్దదిగా ఉండవచ్చు!

## నిర్వచనం మారింది... ముప్పు పెరిగింది!



ఆరావళి పర్వతాల్లో మైనింగ్ అంశం జాతీయ స్థాయిలో దుమారం రేపుతోంది. గనుల తవ్వకాలు ఆపకపోతే దేశ రాజధాని దిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీన్ని తోసిపుచ్చుతున్న కేంద్రం- పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామంటోంది. ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టును ప్రారంభించిన సంగతిని గుర్తుచేస్తోంది. దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. దాదాపు 250 కోట్ల సంవత్సరాలకు మునుపే... అంటే ప్రొటెరోజోయిక్ యుగంలో అవి ఏర్పడినట్లు చరిత్ర చెబుతోంది. ప్రపంచంలోని పురాతన మడత పర్వత వ్యవస్థల్లో ఒకటిగా ఆరావళిని పరిగణిస్తారు. దిల్లీ చెంత మొదలై నైరుతి దిశగా దక్షిణ హరియాణా, రాజస్థాన్ మీదుగా గుజరాత్ వరకు దాదాపు 700 కి.మీ. మేర ఈ పర్వతాలు విస్తరించి ఉన్నాయి. ఇవి అనేక నదులు, వృక్షాలు, వన్యప్రాణులకు నెలవులు. పర్వతశ్రేణి వెంట పదుల సంఖ్యలో జీవవైవిధ్య పార్కులు, అభయారణ్యాలు ఉన్నాయి. థార్ నుంచి గంగా మైదానాల వరకు ఎడారులు విస్తరించకుండా ఆరావళి పర్వతాలే అడ్డుకుంటున్నాయి. వర్షాకాలంలో నీటిప్రవాహాన్ని అదుపు చేస్తున్నాయి. భూగర్భ జలాలను రీఛార్జ్ చేస్తున్నాయి. దిల్లీ జాతీయ రాజధాని ప్రాంతంలో గాలి కాలుష్యం ఇంకా విషమించకుండా నిలువరిస్తున్నాయి.

### ఊహకందని నష్టం!

దేశానికి అత్యంత కీలకమైన ఆరావళి పర్వత శ్రేణిలో విలువైన ఖనిజాలెన్నో లభ్యమవుతాయి. అందుకే అనుమతులతో కొందరు, అక్రమంగా మరికొందరు అడ్డగోలుగా మైనింగ్ చేస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా సాగుతున్న విచ్చలవిడి తవ్వకాలతో కొండలు కరిగిపోతున్నాయి. దాంతో పర్యావరణం అదుపు తప్పుతోంది. చలిగాలులు ముందుగానే దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. ఇవన్నీ చాలాకాలం నుంచీ జరుగుతున్నప్పటికీ ఇప్పుడే ఎందుకు చర్చ సాగుతోందంటే... ఆరావళి పర్వతాలకు కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇవ్వడమే వివాదానికి కారణమైంది. 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలని సర్కారు నిర్వచించింది. అంతకంటే తక్కువ ఎత్తుంటే పర్వతాలుగా పరిగణించలేమని స్పష్టంచేసింది. ఇదే ఇప్పుడు అగ్గి రాజేసింది. ప్రభుత్వ నిర్ణయంపై పర్యావరణవేత్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశానికి ప్రాణావసరమైన పర్వతశ్రేణిని కాపాడాల్సిన ప్రభుత్వమే ఆ బాధ్యతను పక్కనపెట్టి మైనింగ్‌కు ఎలా దారి చూపుతారని ప్రశ్నిస్తున్నారు. ఆరావళి ప్రస్తుత పరిస్థితిపై 'పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ సవివర సమాచారం వెలుగులోకి తెచ్చింది. అక్రమ తవ్వకాలు, అభివృద్ధి పేరిట సాగుతున్న కట్టడాలతో... హరియాణా, రాజస్థాన్‌లోని చార్‌? దాద్రి, భీవానీ జిల్లాల్లో ఆరావళి పర్వతాలు ధ్వంసమయ్యాయి. జీవవైవిధ్యం నాశనమైంది. పరిస్థితి మరింత దిగజారితే ఉత్తర భారతంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఆరావళిలో గనుల తవ్వకాలను సుప్రీంకోర్టు గతంలో నిషేధించినా, అక్రమ కార్యకలాపాలు మాత్రం ఆగలేదు. ఇప్పుడు పర్వతాలకు కొత్త నిర్వచనం ఇవ్వడంతో ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్ ముప్పు పొంచి ఉంది. అదే జరిగితే, దిల్లీ వరకు థార్ ఎడారి విస్తరించే ప్రమాదముంది. భూగర్భజలాలు అడుగంటుతాయి. గాలి నాణ్యత మరింత దెబ్బతింటుంది. అనారోగ్య సమస్యలు పెరిగిపోతాయని 'పీపుల్ ఫర్ ఆరావళీస్' హెచ్చరిస్తోంది. అయితే, 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తున్న కొండలను పర్వతాలుగా పరిగణించలేమని నవంబర్ 20న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. దాన్ని న్యాయస్థానం ఆమోదించింది. ఆరావళి పర్వతశ్రేణుల స్వరూపాన్ని మార్చడానికి మాత్రం వీల్లేదని తేల్చిచెప్పింది. చుట్టూ మైనింగ్ జరుగుతుంటే... పర్వతాల స్వరూపం కచ్చితంగా మారిపోతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. 2024లో ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా పేర్కొన్న కీలకాంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. ఆరావళిలో తక్కువ ఎత్తుండే పర్వతాలే థార్ ఎడారి నుంచి వచ్చే ధూళి, ఇసుకను అడ్డుకోవడంలో కీలకమైనవని ఎఫ్ఎస్ఐ స్పష్టం చేసిందని పర్యావరణవేత్తలు గుర్తుచేస్తున్నారు.

### పునఃసమీక్ష మేలు!

ఆరావళిపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని కేంద్రం ఆక్షేపిస్తోంది. ఆ పర్వతశ్రేణిని కాపాడటానికి ఇప్పటికే చర్యలు చేపట్టామంటోంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. కాలుష్యం, వాతావరణ మార్పులతో క్రమంగా అడవులు అంతరించిపోతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. అందుకే దిల్లీ నుంచి గుజరాత్ వరకు అడవులు పెంచడమే లక్ష్యంగా పునరుజ్జీవన పథకం చేపట్టినట్లు వెల్లడించారు. ఆరావళి చుట్టూ భయాందోళనలు ముసురుకుంటున్న నేపథ్యంలో వంద మీటర్ల కంటే ఎత్తున్నవే పర్వతాలనే నిర్ణయాన్ని కేంద్రం పునఃసమీక్షించాలి. పర్యావరణవేత్తలు, భూవిజ్ఞాన శాస్త్రవేత్తలతో కమిటీ వేసి, వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తులోని 90శాతం ప్రాంతాల రక్షణకు చర్యలు చేపట్టాలి. డిజిటల్ మానిటరింగ్, ఏఐ టూల్స్ వినియోగం, మెషీన్ లెర్నింగ్‌ల ద్వారా అక్రమ మైనింగ్‌ను గుర్తించే వ్యవస్థ ఏర్పాటుచేయాలి. రాజస్థాన్, హరియాణా, గుజరాత్‌లలో మ్యాపింగ్ ప్రోటోకాల్స్ కఠినంగా అమలు చేయాలి. ఇది అక్రమ కార్యకలాపాలను తగ్గించి, రియల్-టైమ్ రక్షణను బలోపేతం చేస్తుంది. ఆరావళి గ్రీన్‌వాల్ వంటి ప్రాజెక్టులను విస్తరించాలి. అడవుల పునరుద్ధరణ, భూగర్భ జలాల రీఛార్జ్ ప్రాజెక్టులు చేపట్టాలి. స్థానికులతో సంయుక్త అటవీ నిర్వహణ కమిటీలు ఏర్పాటుచేసి... ప్రభుత్వం, ఎన్జీవోలు వారికి సహకరించాలి.

## ఏఐ ఒక్కటే చాలదు!

జ్ఞాపకాలూ అనుభవాలు ప్రతి మనిషికీ వ్యక్తిగతమైనవే. ప్రతి ఒక్కరూ జీవిత ప్రయాణంలో ఎన్నో అనుకూల, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటారు. ఆ అనుభవాలే వారి ఆలోచనలకు, నిర్ణయాలకు, వ్యక్తిత్వానికి పునాది వేస్తాయి. అవి వ్యక్తులకే కాదు- సంస్థలకు, సమాజానికి కూడా ఎంతో ఉపయోగపడతాయని చరిత్ర చెబుతోంది. అనీ ఫ్రాంక్ 'ద డైరీ ఆఫ్ ఎ యంగ్ గర్ల్' లాంటివి నాటి పరిస్థితులకు అద్దం పడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎంత ప్రజాదరణ పొందాయో మనకు తెలుసు. పాత తరాలు సాంకేతికతపై తక్కువగా ఆధారపడినప్పటికీ, వారి అనుభవాలు, సలహాలు, సూచనలు జీవన విధానాలను, ప్రమాణాలను మెరుగుపరిచాయన్నది నిస్సందేహం. పుస్తక జ్ఞానం జీవితంలో ఒక భాగం మాత్రమేనని పెద్దలు చెబుతుంటారు. అనుభవాలు నేర్పిన పాఠాలకే వాళ్లు పెద్దపీట వేశారు. పెద్ద సంస్థల సీఈవోల నుంచి సాధారణ వ్యక్తుల వరకు... చాలామంది తమ రోజువారీ అనుభవాలను డైరీ రాసుకుంటుంటారు. అది వ్యక్తిగతం కాబట్టి ఎలాంటి భేషజాలు, కప్పిపుచ్చుకోవడాలు లేకుండా జయాపజయాల్ని, తప్పొప్పుల్ని, సమస్యలను ఎదుర్కొన్న తీరును స్పష్టంగా రాసుకుంటారు. అలాంటి డైరీలు వారి నిజ జీవితానికి నిలువెత్తు సాక్ష్యాలుగా నిలుస్తాయి. అంతెందుకు... మహాత్మాగాంధీ, అబ్దుల్ కలామ్ లాంటి వారు నిష్కర్షగా రాసిన జీవిత చరిత్రలు ఎందరికి స్ఫూర్తినివ్వడం లేదు? అయితే అటువంటి జీవిత చరిత్రలు కొందరివే అందుబాటులో ఉంటాయి. డైరీలు ఎంతోమంది రాస్తారు కానీ అవి బహిరంగంగా అందుబాటులో ఉండవు. టైమ్ మేనేజ్‌మెంట్ నుంచి మానవ సంబంధాలు, ఆర్థిక వనరుల నిర్వహణ, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ వరకు అనేక విషయాలు డైరీలోకి చేరతాయి. ఇంటర్వ్యూలో ఎవరన్నా అడిగితే ఒకటీ అరా బయటికి వస్తాయి కానీ అందరూ అన్నీ చెప్పరు. సరే, ఇప్పుడీ డైరీల ప్రస్తావన ఎందుకొచ్చింది అంటే- నేడు యువతరం అన్నిటికీ ఆన్‌లైన్ మీదే ఆధారపడుతోంది. ప్రతిదీ ఇంటర్నెట్‌లో దొరుకుతుందనీ... చాట్ జీపీటీ, గ్రోక్ లాంటివి ఏదడిగినా చెబుతాయనీ భావిస్తోంది. కృత్రిమ మేధ మోజులో పడి మానవ సహజ మేధస్సును పక్కనపెడుతోంది. అనుభవ పాఠాలకు



దూరమవుతోంది. ఏఐ టూల్స్ పనిచేసేది వాటికి మనం అందించిన డేటా ఆధారంగానే. అవి సమాచారాన్ని ఉన్నది ఉన్నట్లుగా చదివి చెబుతాయి కానీ 'బిట్వీన్ ద లైన్స్' అంటే వాక్యాల మధ్య దాగి ఉండే అంతరార్థాన్ని గ్రహించలేవు. దాంతో సమాచారం కోసం వాటిమీద ఆధారపడేవాళ్లు సహజంగానే విషయాన్ని పైపైనే తప్ప లోతుగా తెలుసుకోలేకపోతున్నారు. ఆ లోటు తీరాలంటే- డిజిటల్ టూల్స్‌ను దాటుకుని వెళ్లి అనుభవజ్ఞులతో పరిచయాలు పెంచుకోవాలి. వారితో మాట్లాడుతూ ఉంటే సందర్భానుసారం వాళ్లు చెప్పే మంచి విషయాలను పాఠాల్లా మెదడులో పదిలపరచుకోవచ్చు. మనం పనిచేస్తున్న, ఆసక్తి ఉన్న రంగాల్లో నిపుణులుగా, విజేతలుగా పేరొందిన వారి దగ్గరికి వెళ్లాలి. శిష్యరికం చేయాలి. అప్పుడే సమాచారానికి అనుభవ జ్ఞానం తోడై మేధస్సును పరిపుష్టం చేస్తుంది.

## గాందారిపల్లి గ్రామంలో సర్పంచ్ ప్రచారంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి...



మెదక్.**ఆకాంక్ష డిసెంబర్ 09 :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం గాందారిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తరఫున మంగళవారం ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి పాల్గొని ప్రజలతో సమావేశమయ్యారు.సర్పంచ్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను వారు కోరారు. గ్రామాభివృద్ధి దిశగా బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటున్న పథకాలు, అభ్యర్థి చేస్తున్న సేవలను ప్రజలకు వివరించారు. ప్రచార కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రచారంలో వేగం పెంచిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు....



మెదక్. **ఆకాంక్ష డిసెంబర్ 09 :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం ఉప్పెనలా జోరందుకుంది. గ్రామంలోని 10 వార్డులలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చివరి దశ ప్రచారంలో దూసుకెళ్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు గడప గడప తిరుగుతున్నాయి. బీఆర్ఎస్ తరఫున జక్కన్నపేట దండోల మంజుల సామేలు, కాంగ్రెస్ తరఫున దండం సుశీల దుర్గేష్ సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేశారు. గ్రామంలో 2,000కి పైగా ఓటర్లు ఉండటంతో రెండు పార్టీలూ తమ విజయం ఖాయమనే నమ్మకంతో ప్రచారాన్ని మరింత వేగవంతం చేశాయి.ప్రచార సందర్భంగా అభ్యర్థులు ఓటర్లను వ్యక్తిగతంగా కలుస్తూ తమ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. "జనమే మా బలం%ో% గెలుపు మాదే" అని రెండు పార్టీల అభ్యర్థులూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రాజకీయ వాతావరణం రోజు రోజుకూ వేడెక్కుతుండగా, ఓటర్లు మాత్రం ఇప్పటికీ తమ నిర?యాన్ని గోప్యంగా ఉంచుతున్నారు.ఈనెల 11వ తేదీన జరిగే ఎన్నికలతో నాగ్సాన్పల్లి సర్పంచ్ పదవి ఎవరిది అన్నది తేలిపోనుంది. గ్రామ ప్రజలు మాత్రం "ఎవరికి బాధ్యత ఇస్తామో ఆ వ్యక్తి అభివృద్ధి పరచాలన్నదే మా ఆశ" అంటూ అభ్యర్థుల పని తీరు, ఇచ్చిన హామీలను పరిశీలిస్తున్నారు.

## చదువుల తల్లికి వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత...



గోదావరిఖని. **ఆకాంక్ష డిసెంబర్ 09 :** సిద్దిపేట పట్టణంలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సంపాదించిన దళిత విద్యార్థిని సౌజన్యకు ఆర్థిక సహాయం అందిస్తూ వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ మరోసారి సేవా స్ఫూర్తి చాటుకుంది. శుక్రవారం మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ అగ్రనేత, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో ఈ ఆర్థిక సాయం అందజేశారు. ఎంబిబిఎస్ చదువుకు అవసరమైన కాలేజీ ఫీజుల కోసం సాయం కోరుతూ ఎదురు చూస్తున్న సౌజన్యకు వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ తరఫున ?1,50,000 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు సౌజన్యను అభినందిస్తూ, చదువులో ముందుకు సాగాలి ఎలాంటి అవసరం వచ్చినా సిద్దిపేటలోని నా కార్యాలయాన్ని నేరుగా సంప్రదించండి" అని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.సామాజిక సేవలో ఫౌండేషన్ చేస్తున్న కృషిని స్థానికులు అభినందించారు.

## పంచాయతీ ఎన్నికల డ్యూటీకి ఆన్‌డ్యూటీగా పరిగణించాలి...



గోదావరిఖని.**ఆకాంక్ష డిసెంబర్ 09 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విధుల్లో ఉన్న సింగరేణి సిబ్బందిని ఆన్ డ్యూటీగా పరిగణించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం బిఎంఎస్ డిమాండ్ చేసింది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు రామగుండం ఏరియా- జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌కు బిఎంఎస్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం సింగరేణి 11 ఏరియాల్లోని సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ ఆదేశాలు జారీ చేసిన యాజమాన్యం, గతంలో జరిగిన ఎమ్మెల్యేఎంపీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బంది అనేక ఆర్థిక నష్టాలు ఎదుర్కొన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.ఎన్నికల డ్యూటీ వల్ల గతంలో జరిగిన నష్టాలు సంవత్సరం మాస్టార్‌లలో ఎలక్షన్ డ్యూటీ రోజులు నమోదు కాలేదని,క్వార్టర్లీ బోనస్‌పై ప్రభావం పడిందని,లాభాల వాటా (ప్రాఫిట్ షేర్)లో నష్టం జరిగిందని మస్టర్ ఆధారంగా ఇచ్చే లీవుల్లో కోత పడిందన్నారు.ప్లే డే లెక్కల్లో కూడా నష్టం జరిగిందని తెలిపారు.ఈ అనుభవాల పునరావృతం కాకుండా ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికల డ్యూటీల్లో పాల్గొంటున్న సిబ్బందిని ఆన్‌డ్యూటీగా ప్రకటించాలని యాజమాన్యం వెంటనే నిర?యం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్న సతీష్, భూమయ్య, అజయ్, రమేష్, గోపి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ: కోరుకంటి చందర్



గోదావరిఖని. **ఆకాంక్ష డిసెంబర్ 09 :** పెద్దపల్లి జిల్లా రామగుండంలో విజయ్ దివస్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర స్థాపనలో కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగం ప్రధాన కారణమని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు నిర్వహిస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు అర్పించారు. అనంతరం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఉన్న తెలంగాణ అమరుల స్తూపం వద్ద నివాళులు చెల్లించారు. అలాగే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కేసీఆర్ అంటే పోరాటం కేసీఆర్ ఆమరణ దీక్ష లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేది కాదు. ఆయన 11రోజుల దీక్షే తెలంగాణ సాధనకు మార్గం సుగమం చేసిందని పేర్కొన్నారు. నవంబర్ 29 దీక్షా దివస్ లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన, అలాగే డిసెంబర్ 9 ప్రకటన లేకపోతే జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సాధ్యమే కాదని అన్నారు. ఈ మూడు రోజులు తెలంగాణ చరిత్రలో




అత్యంత కీలకమైనవని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మూల విజయ రెడ్డి, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష?, వేణీ గాధం విజయ, బాదే అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, బోడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, నారాయణదాసు, మారుతి, దొమ్మెటి వాసు, చల్లా రవీందర్ రెడ్డి, పిల్లి రమేష్, మేడి సదానందం, అర్షనపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, కోడి రామకృష?, ఆవునూరి వెంకటేష్, బాలరాజు, గుంపుల లక్ష్మి, గుర్రం పద్మలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సర్పంచ్? ఎన్నికల్లో బోనాసి రామకృష్? క్రేజ్...

నాగర్ కర్నూల్. **ఆకాంక్ష డిసెంబర్ 09 :** పాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతూ ఉండగా, ప్రజల ప్రేమాభిమానాలను చూరగొంటూ ముందంజలో సాగుతున్న అభ్యర్థిగా బోనాసి రామకృష? పేరు బలంగా వినిపిస్తోంది. మృదుస్వభావం, ఆచితూచి మాట్లాడే తీరు, అందరినీ ఆకట్టుకునే నవ్వు ఈ లక్షణాలతో రామకృష? గల్లీ గల్లీ, ఇంటింటా ప్రజాదరణను మరింతగా పెంచుకుంటున్నారు.98 శాతం అక్షరాస్యతతో ప్రత్యేకతను సంతరించుకున్న పాలెం గ్రామ పంచాయతీ ఎస్సీ జనరల్ గా రిజర్వ్ అయింది. ఈనెల 14న జరిగే పోలింగ్‌లో ఐదుగురు అభ్యర్థులు తలపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున గంగు కృష?వేణి, స్వతంత్ర అభ్యర్థిగా లాయర్ రామచందర్, బీఆర్ఎస్ అభ్యర్థిగా బోనాసి రామకృష?తో పాటు దశరథం, నాగయ్యలు రంగంలో ఉన్నారు.గతంలో ఉపసర్పంచిగా పనిచేసిన రామకృష?కు అప్పటినుంచి కొనసాగుతున్న ప్రజాదరణ ఈ ఎన్నికల్లో మరింత బలం చేకూర్చుతోంది. 12 వార్డుల మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న పాలెంలో ప్రతి వాడలోనూ రామకృష? పర్యటనలు సుడిగాలిలా సాగుతున్నాయి. ప్రజల సమస్యలను ఆవగాహనతో వింటూ, తాను చేయాలనుకుంటున్న అభివృద్ధి ప్రణాళికలను వారికి వివరించడంతో సానుకూలత పెరుగుతోంది.బీఆర్ఎస్ నాయకులు పుప్పాల శ్రీనివాస్ గౌడ్ అండదండలతో రామకృష? ఎన్నికల ప్రచారం దూకుడుగా





కొనసాగుతోంది. రాజకీయ ఎత్తుగడల్లో అనుభవం కలిగిన శ్రీనివాస్ గౌడ్ మార్గనిర్దేశంతో జనానుకూలత మరింత పెరుగుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇక కాంగ్రెస్ అభ్యర్థి గంగు కృష?వేణి, స్వతంత్ర అభ్యర్థి రామచందర్ కూడా తమదైన శైలిలో ప్రచారం సాగిస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు కసరత్తులు చేస్తున్నారు. అయినప్పటికీ రోజురోజుకు రామకృష? ప్రజాదరణ పెరుగుతుండడాన్ని స్థానికులు గమనిస్తున్నారు. గ్రామానికి సేవ చేయడానికి సిద్ధం" అని రామకృష? చెప్పిన మాటలు ప్రజలలో విశ్వాసం పెంచుతున్నాయి. సర్పంచ్‌గా గెలిస్తే అవినీతి లేకుండా, పారదర్శకంగా పనిచేసి పాలెంను రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అండతో పాటు శ్రీనివాస్ గౌడ్, సుమలత, ఖదీర్, బాలస్వామి, చంద్రారెడ్డి, సత్యన్న, కుర్మయ్య, కుమ్మరి స్వామి, జగదీశ్వర్, రవీందర్ రెడ్డి తదితర నేతలు రాత్రింబవళ్ళు రామకృష? ప్రచారంలో పాల్గొనడం అతనికి బలంగా మారింది.తనపై ప్రజల నమ్మకం, నాయకుల మద్దతు, తన నిజాయితీ ఇవన్నీ కలిసొచ్చి తాను విజయదిశగా దూసుకెళ్తున్నానని రామకృష? విశ్వాసంగా పేర్కొన్నారు.

## ముస్త్యాల ప్రజల కోసం ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతా...!

### బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుంకరి మహేందర్ (మహేష్)

రామగిరి.**ఆకాంక్ష డిసెంబర్ 09 :** నమ్ముకున్న గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉంది వారు గెలిపిస్తే ప్రజాసేవ చేస్తా అని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుంకరి మహేందర్ అన్నారు. రామగిరి మండలం ముస్త్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సుంకరి మహేందర్ (మహేష్) నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని పన్నాగాలు పన్నినా తన విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని గ్రామ ప్రజల ఆశీర్వాదం తనపై ఉందని ధీమా వ్యక్తం



చేస్తూ ఇంటింటికి ప్రచారం చేశారు.నేను గెలిచిన తర్వాత చేయాల్సిన గ్రామ దేవత అయిన ఊరు పోచమ్మ కొలిపించడం నది ఒడ్డుకు పుష్కర ఘాటు నిర్మించడం, స్మశాన వాటికకు వెళ్లే దారి సిసి రోడ్ వేపించడం గ్రామ పంచాయతీ నుండి కొత్త రోడ్డు వరకు సిసి రోడ్ వేయించడం ప్రజలకు గుడి నిర్మించడం గ్రామంలో వీధి దీపాలు సెంటర్లైట్ ఏర్పాటు చేయడం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ఇంకా మరెన్నో అభివృద్ధి పనులు చేయడం కోసమే మీ ముందుకు వస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ లో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు...



గోదావరిఖని**ఆకాంక్ష డిసెంబర్ 09 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం, మంచిర్యాల జోన్ పరిధిలో.. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట మండలలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న జరగనున్న నేపథ్యంలోపైన తెలిపిన మండలాల్లో డిసెంబర్ 9న సాయంత్రం 5 గంటల నుండి ఫలితాలు ప్రకటించే వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమల్లో ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ ఆంక్షల కాలంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం. ఎన్నికల వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కవ్వింపు చర్యలు, గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా చోటు చేసుకున్నట్లయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, ఫారెస్ట్ అధికారులు, కేంద్ర బలగాలు, హోమ్‌గార్డులు మరియు ఎస్ పి ఓ లకు మాత్రం ఈ నిషేధాలు వర్తించవని తెలిపారు.ఊరేగింపులు,ర్యాలీలుసమావేశాలు చట్టపరమైన అనుమతి లేకుండా చేపట్టకూడదని, పోలింగ్ కేంద్రాలకు ఒక కిలోమీటర్ పరిధిలో కర్రలు, కత్తులు, తుపాకులు లేదా ఎలాంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని సిపి స్పష్టం చేశారు. తాత్కాలిక నిర్మాణాలు అయిన షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేయడానికి కూడా అనుమతి తప్పనిసరి అని చెప్పారు. మైకులు, లౌడ్ స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, సభలు నిర్వహించడం, ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం నిషేధమని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధమైన ప్రకటనలు, ప్లకార్డులు, గుర్తులు ప్రదర్శించడం కూడా చట్టవ్యతిరేకమని పేర్కొన్నారు.

## ముస్త్యాల గ్రామాన్ని గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దడం నా జీవిత లక్ష్యం...

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నడిపెల్లి రాజేశ్వరరావు...




రామగిరి. **ఆకాంక్ష డిసెంబర్ 09 :** గ్రామ అభ్యున్నతిని అగ్రస్థానానికి తీసుకెళ్లాలనే సంకల్పంతో ముస్త్యాల గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిగా ముందుకు వచ్చిన నడిపెల్లి రాజేశ్వరరావు ప్రజల్లో అభివృద్ధి శంఖారావాన్ని మోగించారు. ముస్త్యాల గ్రామాన్ని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దడం నా జీవిత లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. గ్రామ ప్రజలతో ఇంటింటా తిరుగుతూ ప్రచారాన్ని ప్రారంభించిన రాజేశ్వరరావుతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ... చివరి వ్యక్తి సైతం అభివృద్ధి ప్రయోజనం అందుకునేలా గ్రామాన్ని తీర్చిదిద్దడం నా బాధ్యతగా స్వీకరించాను. ముస్త్యాల లోపల ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మీ ఆశీర్వాదం, మీ ఒక్క ఓటే నా బలం" అని చెప్పారు.గ్రామ ప్రజలు నన్ను నమ్మి అవకాశం ఇస్తే, ప్రజా సేవ పట్ల నా తపనను కాగితం మీద కాకుండా పనుల రూపంలో చేసి చూపిస్తానని ముస్త్యాల గ్రామం పట్ల నాకు ఉన్న ప్రేమే ఈ ఎన్నికల్లో నాకు పోటీ చేసే ధైర్యం ఇచ్చిందని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజేశ్వరరావుకు తమ మద్దతు తెలిపారు. గ్రామస్తులు కూడా అభివృద్ధి పట్ల రాజేశ్వరరావు చూపుతున్న కట్టుబాటు పట్ల సానుకూలంగా స్పందించారు.

## ఎన్నికల బందోబస్తు విధులలో అలసత్వం వద్దు...

### అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలి...

### - గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్...

గోదావరిఖని.**ఆకాంక్ష డిసెంబర్ 09 :** డిసెంబర్ 11 న పెద్దపల్లి పరిధిలోని గోదావరిఖని సబ్ డివిజన్ మంథని, ముత్తరం, రామగిరి, కమాన్ పూర్ మండలలో జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి ఆదేశాల మేరకు రామగిరి లోని పంక్షన్ హల్ లో ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులు పోలీస్ సిబ్బంది, హోం గార్డ్స్ సిబ్బందికి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ సమావేశం నిర్వహించి సలహాలు,సూచనలు ఆదేశాలు ఇచ్చారు.ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఏసీపీ అన్నారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకిత భావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఏసీపీ స్పష్టం చేశారు. సిబ్బంది విధి నిర్వహణలో చేయవలసిన పనులు చేయకూడని పనుల గురించి వివరించారు, ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర?యాలు తీసుకోవద్దని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా లేదా క్రమశిక్షణారాహిత్యాన్ని ప్రదర్శించినా దానిని అత్యంత తీవ్రమైన చర్యగా పరిగణించడం జరుగుతుందని, కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఈ సందర్భంగా ఏసీపీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, మంతిని సిఐడి రాజు గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి రవీందర్, మైలా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజకుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలనా సంస్థ పెద్దపెల్లి జిల్లా చైర్మన్ గా అల్వాల రాజేందర్..



పెద్దపల్లి బ్యూరో.**ఆకాంక్ష డిసెంబర్ 09 :** పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన అల్వాల రాజేందర్ గతంలో బి/జి మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థలో పని చేసినప్పటికీ తన సేవలను గుర్తించి జాతీయ ఫౌండర్ అండ్ చైర్మన్ భయపనేని వెంకటేశ్వర్లు, నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రావుల తిరుపతయ్య, నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ పొదిలి పవన్ కుమార్ లు పెద్దపల్లి జిల్లా నిర్మూలన సంస్థ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగిందని అలువాల రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రావుల తిరుపతయ్య మాట్లాడుతూ సమాజం పట్ల చట్టాల పట్ల అవినీతి నిర్మూలన పట్ల అవగాహన ఉన్నటువంటి అలువాల రాజేందర్ ని పెద్దపల్లి జిల్లా చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగిందని సమాజంలో ఎలాంటి అన్యాయం జరిగిన ముందుండాలని మానవ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తనకు గతంలో నియోజకవర్గ ఇంచార్జి గా జిల్లా చైర్మన్ గా అదే బాధ్యతల అప్పగించడం జరిగిందని సేవలను గుర్తించి రెండోసారి జిల్లా చైర్మన్ పదవి బాధ్యత అప్పగించినదుకు గాను రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు గాను నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ వెంకటేశ్వర్లుకి, నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రావుల తిరుపతయ్య, బోర్డు ఆఫ్ డైరెక్టర్ పొదిలి పవన్ కుమార్, బోర్డు ఆఫ్ డైరెక్టర్ మరియు గుంటూరు డిప్యూటీ మేయర్ సహేదా కి రాజేందర్ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

## గ్రామ పంచాయతి ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిని నిలదీసిన ప్రజలు...



మహబూబాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 09 :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని వెలికట్ట గ్రామంలో ప్రచారం నిర్వహించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డిని ప్రజలు, సొంత కార్యకర్తలే ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామ మహిళలు సమస్యలను వరుసగా ముందుకు తెచ్చారు."నా మనవరాలికి పెళ్లై రెండేళ్లు అవుతోంది. కళ్యాణ లక్ష్మి ఎందుకు ఇవ్వడం లేదు?" నా మనవరాలకి ఓ కూతురు కూడా పుట్టింది కళ్యాణ లక్ష్మి ఎప్పుడిస్తారని డీకొండ సోమలక్ష్మి ప్రశ్నించగా, మరో వృద్ధురాలు "పెన్షన్ రూ.4,000 ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదు..మా సమస్య ఎవరు చూసుకుంటారు?" అని నిలదీశారు. కాంగ్రెస్ నుంచి రెబల్ అభ్యర్థులు బరిలో ఉండటంతో ఎవరికి ఓటేయాలో తెలియడం లేదని మహిళలు అసహనం వ్యక్తం చేశారు.

### ఇందిరమ్మ ఇండ్ల జాడే లేదు..

"ఒకే వార్డులో నలుగురు, ఐదుగురు నిలిస్తే ప్రజలు ఎలా ఓటేయాలి?'' అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇంతటితో ఆగకుండా, కాంగ్రెస్ పార్టీకి సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలే "పార్టీ కోసం శ్రమించాం..కానీ ఇందిరమ్మ ఇండ్లు మాత్రం ఇవ్వలేదు అంటూ ఝాన్సీ రెడ్డిని నిలదీశారు. అదే సమయంలో ప్రచారం సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు స్థానికుల్లో మరింత ఆగ్రహాన్ని రేకెత్తించాయి. "రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలకు సర్పంచులు లేరు.అసలు ఎన్నికలు నిర్వహించేదే కాంగ్రెస్ ప్రభుత్వమని స్థానికులు ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్పంచ్‌లను గెలిపిస్తే పోలీస్, రెవెన్యూ శాఖల పనులు సులభంగా అవుతాయి. సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుతాయి. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించకపోతే మీ ఓట్లు చెత్తబుట్టలో పడినట్టే" అని ఝాన్సీ రెడ్డి మాట్లాడిన మాటలకు స్థానికులు ఆశ్చర్యపోయారు. ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేకపోయిన ఝాన్సీ రెడ్డి చివరకు అక్కడి నుండి వెళ్లిపోవడం గ్రామంలో చర్చనీయాంశమైంది.

## ఏసీబీకి చిక్కిన నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఏడీఈ....

15 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఉండగా రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు...



నాగర్‌కర్నూల్. **ఆకాంక్ష డిసెంబర్ 09 :** ప్రభుత్వ ఉద్యోగ నిబంధనలను తుంగలో తొక్కుతూ అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్న విద్యుత్ శాఖాధికారి ఏసీబీ వలలో చిక్కారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం నిర్వహించిన దాడిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ఎద్దుల వెంకటేశ్వర్లు ను రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు. వెల్దండ మండలం చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన బాధితుడు తన ఇంటి వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, తన పేరుపై మీటర్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖను సంప్రదించాడు. ఈ పనుల నిమిత్తం ఏడీఈ వెంకటేశ్వర్లు రూ.20 వేలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో బాధితుడు ఈ విషయం ఏసీబీకి ఫిర్యాదు చేయగా, అధికారులు పథకం ప్రకారం వల వేయగా మంగళవారం రూ.15 వేల లంచం తీసుకుంటున్న వేళ అరెస్టు చేశారు.అవసరమైన రసాయన పరీక్షలు జరిపిన అనంతరం, కేసు నమోదు చేసి, నిందిత ఏడీఈ వెంకటేశ్వర్లును హైదరాబాద్ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానానికి హాజరుపర్చినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.అవినీతిపై తమ పోరాటం కొనసాగుతుందని, ప్రజలు ఫిర్యాదులకు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బాసర ద్వాదశ జ్యోతిర్లింగ మందిరంలో ఘనంగా మాసోత్సవం...



బాసర,**ఆకాంక్ష డిసెంబర్ 09 :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో చదువుల తల్లి బాసర మహా సరస్వతి దేవాలయం సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివ లింగస్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము) మాసోత్సవమ మరియు ఆరుద్ర నక్షత్ర ప్రయుక్తముగా ప్రత్యేక పూజా కార్యక్రమములు , హెూమములు అన్నదానము ఘనంగా నిర్వహించారు. ముందుగా కలశస్థాపన, విఘ్నేశ్వర పూజ శ్రీ మహా గణపతికి ,శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మరియు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారికి మహారుద్రాభిషేకం, భస్మార్చన ,గణపతి నవగ్రహ సరస్వతి ,మేధా దక్షిణామూర్తి , రుద్రహెూమములు , గోపూజ నిర్వహించారు .సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు ఆదిశ్రీ కూచిపూడి అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి శ్రీవల్లి పారంకుశం మరియు శ్రీ మీనాక్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ జి వి మోహనరావునాట్యాచార్యుల శిష్యులచే నృత్యకళార్చన నిర్వహించారు. మరియు నాట్య గురువులకు ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవా పురస్కారము మరియు నాట్య కళాకారులకు ప్రశంసా పత్రాలు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాధ శర్మ సంధ్య దంపతులు అందజేశారు. జిడిగె రాజేశం విమల దంపతులు అన్నదానం కార్యక్రమం చేశారు. ప్రముఖ వైశ్య ప్రముఖులు గాదె ప్రవీణ్, శ్రీదేవి ,నూకల గణేశ్ అన్నపూర? , పల్లికొండ రాజేందర్ తుకారాం గందే వార్ , శక్కరి గోవర్ధన్ పద్మ ,దంపతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బోయిని రమేష్ ను గెలిపించాలి...

మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు




సంగారెడ్డి **ఆకాంక్ష డిసెంబర్ 09 :** మల్లేపల్లి గ్రామం ఇంకా అభివృద్ధి చెందాలని అందు కోసం 4 సార్లు ఏకగ్రీవంగా కార్మిక నాయకుడు అయినా బి. రమేష్ ను ఎక్కువ మెజారిటీ తో గెలిపించుకోవాలని, మాజీ మండల అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు రాజేశ్వరరావు దేష్ పాండే అన్నారు, మల్లేపల్లి గ్రామంలో జరిగినా ప్రజా ర్యాలీ,బహిరంగ సభలో జరిగినా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,తమ హయంలో అనేక పరిశ్రమలు స్థాపించి,మల్లేపల్లి గ్రామం తో పాటు,చుట్టు పక్కల గ్రామాలైన గోపులారం,తెర్పోల్, గుంత పల్లి ,గొల్లపల్లి గ్రామాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేల మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు, తమ తర్వాత అధి కారంలోకి వచ్చిన కంపెనీలో ఒక్కరికి కూడా పర్మనెంట్ ఉద్యోగం చెయ్యలేదని విమర్శించారు.ఇప్పటికైనా ,కార్మిక,కూలీలు,యువకులు,యువతి ,ప్రజల పక్షాన ఉండే,మృది స్వబవి అందరి మనిషి అయినా బి.రమేష్ మల్లేపల్లి గ్రామ అబివృద్ధి కి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు,మల్లేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ... రాజకీయాలు పూర్తిగా వ్యాపారమైనంగా మారతాయని ,డబ్బు,మద్యం, విష రాజకీయాలకు ప్రజలు స్వాతి చెప్పి, నిస్వార్థ, సేవా,ప్రజల మనిషిని గెలిపించుకోవాలన్నారు.ఈ సందరరేగా నరేన్ పాండే,మేజ్ వార్డు మెంబర్, ముస్లిం వెలోరే నాయకుడు సవారీ అలీబాబా, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి...

హైదరాబాద్ రోడ్డుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు ఎందుకు...

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ధ్వజం...



హైదరాబాద్ **ఆకాంక్ష డిసెంబర్ 09 :** సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల తలరాత మార్చలేదు గానీ.. తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్చి అస్తిత్వాన్ని దెబ్బతీశారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని అన్నారు. ఈ సందరరేగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏం చేశాడని హైదరాబాద్ రోడ్డుకు ఆయన పేరు పెడుతున్నారని హరీష్ రావు ప్రశ్నించారు. అమెరికాలో మన పిల్లలకు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణను ఇచ్చినట్టే ఇచ్చి.. ప్రకటన వెనక్కి తీసుకున్నారని మండిపడ్డారు. దీంతో ఎంతో మంది బిడ్డలు ప్రాణాలు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 23ను విద్రోహి దినంగా జరపాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను దెబ్బతీసేలా రేవంత్ వ్యవహారం ఉందని హరీష్ రావు ధ్వజమెత్తారు.

## వేములవాడలోని భీమేశ్వరాలయం హుండీ లెక్కింపు పూర్తి...



రాజన్న సిరిసిల్ల.**ఆకాంక్ష డిసెంబర్ 09 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న శ్రీ భీమేశ్వరాలయంలో 14 రోజుల హుండీ లెక్కింపు పూర్తయింది. ఈ సందరరేగా ఆలయ హుండీ ఆదాయంగా మొత్తం రూ. 1,29,27,470 నమోదైంది.భక్తుల భక్తిశ్రద్ధను ప్రతిబింబించేలా ఈసారి హుండీ ఆదాయం గణనీయంగా పెరిగినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. లెక్కింపులో బయటపడిన అమూల్య ద్రవ్యాల్లో మిశ్రమ బంగారం 60 గ్రాములు 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోలు 800 గ్రాములు గుర్తించారు. వీటిని అధికార ప్రక్రియల ప్రకారం భద్రపరిచినట్లు తెలిపారు.హుండీ లెక్కింపులో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి, ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ రాజమౌళి, ఆలయ ఏఈఓలు, పర్యవేక్షకులు, అర్చకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లను ఎస్పీఎఫ్, హెూమ్ గార్డ్ సిబ్బంది పర్యవేక్షించారు.అలాగే, ఈ హుండీ వెంపక కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు సైతం భాగస్వాములయ్యారు. పెరిగిన ఆదాయాన్ని భక్తులకు మెరుగైన సేవలు, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు.

# స్వేచ్ఛాయుత ఓటింగ్‌కు పోలీసుల భరోసా...

ప్రశాంత ఎన్నికల కోసం పోలీస్ ఫ్లాగ్ మార్చ్...

గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్...

గోదావరిఖని.**ఆకాంక్ష డిసెంబర్ 09 :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ పర్యవేక్షణలో మంథని సర్కిల్, కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో మంథని సర్కిల్ పరిధి రచ్చపల్లి, ఎగ్లాస్ పూర్, ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడేడు, కేశనపల్లి, బేగంపేట్, నాగపల్లి , కమాన్‌పూర్ మండల కేంద్రంలో స్వేచ్ఛాయుత ఓటింగ్‌కు పోలీసుల భరోసా ప్రశాంత ఎన్నికల కోసం, శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామాలలో, ప్రధాన వీధులలో ఫ్లాగ్ మార్చ్‌లో పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతలను బలోపేతం చేయడానికి, ఓటర్లలో నమ్మకం కల్పించేందుకు, ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఏసీపీ తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా, ధైర్యంతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రత్యేకంగా కోరారు.



చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట, డబ్బు-మద్యం పంపిణీ నివారణ, శాంతియుత, స్వేచ్ఛాయుత ఓటింగ్ వాతావరణం లో భయపడకుండా, ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా మీ ఓటు హక్కును వినియోగించు కోవాలని, అదేవిదంగా ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, మండలంలో శాంతి%--%భద్రతలు భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని అధికారులు




తెలిపారు.ఈ సమావేశంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, మంథని సిఐ బి. రాజు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజకుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే తొలి 'హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం'

తరుణ్ థక్రాల్ హాబీకి ఫలితం 'హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం'

### హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం వాహనాలు

ఒక మంచి హాబీ జీవిత ప్రయాణంలో కీలక భాగంగా మారిపోతుంది. కొందరు తమ హాబీతో చరిత్ర సృష్టిస్తారు. ఓ వ్యక్తి తన హాబీని ఏకంగా జాతీయ వారసత్వంగా మార్చాడు. పాతతరం వింటేజ్ కార్లను సేకరించి భద్రపరిచే ఆయన హాబీకి ప్రభుత్వం కూడా ఆర్థిక మద్దతును అందించింది. దీంతో 1930 - 1970 మధ్యకాలంలో భారత మార్కెట్‌లోకి వచ్చిన వింటేజ్ కార్లతో దేశంలోనే మొట్టమొదటి 'హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం' ఏర్పాటైంది. తరుణ్ థక్రాల్‌కు ఈ హాబీ దిశగా ప్రేరణ ఇచ్చిన అంశమేది? తన కాస్ట్లీ హాబీని ఆయన ఎలా సాకారం చేయగలిగారు? విశిష్టమైన వింటేజ్ కార్ల కలెక్షన్‌తో మ్యూజియం ఏర్పాటు ఎలా జరిగింది? ఈ కథనంలో తెలుసుకుందాం. దిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉన్న సోహ్నా రోడ్‌లో వింటేజ్ కార్లతో హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం ఉంది. ఈ కేటగిరీలో మనదేశంలో ఏర్పాటైన తొలి మ్యూజియం ఇదే కావడం విశేషం. దీని ఏర్పాటు వెనుక ఓ వ్యక్తి శ్రమ, అభిరుచి, పట్టుదల దాగి ఉన్నాయి. అతడే తరుణ్ థక్రాల్. దిల్లీకి చెందిన ఆయన బాల్యం నుంచే పాత వస్తువులు, వాహనాలను సేకరించి భద్రపరిచేవారు. కాలక్రమంలో తరుణ్ థక్రాల్‌కు వింటేజ్ కార్ల సేకరణపై ఆసక్తి పెరిగింది. ఈవిధంగా అలనాటి మేటి కార్లను సేకరించే మహా కసరత్తును ఆయన ప్రారంభించారు.

### హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం వాహనాలు

### తొలి వింటేజ్ కారును అలా సేకరించాను

"తొలిసారిగా నేను సేకరించిన ఓ వింటేజ్ కారు గురించి ఇప్పటిదాకా మర్చిపోలేదు. రాజస్థాన్‌లోని రామ్‌గఢ్‌లో 1932 మోడల్‌కు చెందిన షెవ్రొలెట్ ఫైటన్ కారు ఉందని తెలిసింది. ఆ కారు లాహెూర్ ప్రెసిడెన్సీకి చెందిందని చెప్పారు. నేను స్వయంగా దాన్ని కొనడానికి రామ్‌గఢ్‌కు వెళ్లాను. యజమాని ఆ కారును షెడ్డు కింద కాకుండా, బహిరంగ ప్రదేశంలో పార్క్ చేసి ఉంచాడు. ఎండకు కారు టైర్లు, రబ్బరు భాగాలు, సీటు పూర్తిగా దెబ్బతిన్నాయి. కారు ఫ్రేమ్ మాత్రమే మిగిలి ఉంది. ఇంజిన్ ఏ మాత్రం చెక్కుచెదరలేదు. ఎలాగోలా ఆ కారును కొని, ట్రక్కులో దిల్లీకి తీసుకొచ్చాను. అనంతరం ఆ కారుకు అవసరమైన విడిభాగాల వివరాలతో లిస్టును తయారు చేశాను. దాని ఆధారంగా ఆర్డర్ ఇచ్చి, అమెరికా నుంచి విడిభాగాలన్నీ తెప్పించాను. వాటితో రిపేర్ చేయించి, షెవ్రొలెట్ ఫైటన్ కారును తిరిగి నడిచే స్థితికి తీసుకొచ్చాను. నేను కార్లను కూడా మనుషుల్లాగే భావిస్తాను. దాదాపు ఏడాది పాటు శ్రమించి షెవ్రొలెట్ ఫైటన్ కారుకు మళ్లీ ప్రాణం పోసినందుకు చాలా సంతోషం కలిగింది" అని తరుణ్ థక్రాల్ అలనాటి జ్ఞాపకాన్ని నెమరువేసుకున్నారు.



### హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం వాహనాలు

100కుపైగా వింటేజ్ కార్లు : మరమ్మతులు, నిర్వహణ ఇలా

తరుణ్ థక్రాల్ ఏర్పాటు చేసిన హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియంలో 100కుపైగా వింటేజ్ కార్లు ఉన్నాయి. వాటిలో దాదాపు 60 వింటేజ్ కార్లు పనిచేసే స్థితిలోనే ఉన్నాయి. వ్యయప్రయాసలకు ఓర్చుకొని ఈ అన్ని కార్లకు తరుణ్ మరమ్మతులు చేయించారు. వాటన్నింటిని మళ్లీ పనిచేసే స్థితికి తీసుకొచ్చారు. మిగతా 40 కార్ల పునరుద్ధరణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ మ్యూజియంలోని ప్రతీకారుకు ఒక్కో ప్రత్యేకత ఉంది. వాటన్నింటిని కంటికి రెప్పలా తరుణ్ నిర్వహిస్తుంటారు. వర్కింగ్ కండీషన్‌లో ఉండేలా ఎప్పటికప్పుడు వాటికి తగిన మరమ్మతులు, సర్వీసింగ్ చేయిస్తుంటారు. మొదట్లో కొందరు మెకానిక్‌లతోనే ఈ అన్ని కార్లకు రిపేరింగ్స్ చేయించేవారు. ఇప్పుడు ఇందుకోసం వింటేజ్ కార్ల స్పెషలిస్ట్ మెకానిక్‌లను రిక్రూట్ చేసుకుంటున్నారు. ధరను ఏ మాత్రం లెక్క చేయకుండా, మ్యూజియంలోని అన్ని పాతతరం కార్ల విడి భాగాలను అమెరికా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా నుంచి తెప్పించి స్టాక్ చేయిస్తున్నారు. ఈ వింటేజ్ కార్లు ఎలక్ట్రానిక్ రకానివి కాదు. అవి పూర్తిగా మెకానికల్ కార్లు. ఒక్కసారి రిపేర్ అయితే ఏళ్ల తరబడి పెద్దగా సమస్యలు రావు.

### హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం వాహనాలు

### ప్రభుత్వ సహాయంతో రవాణా మ్యూజియం

తన హాబీకి రెక్కలు తొడిగే దిశగా తరుణ్ థక్రాల్ 12 ఏళ్ల క్రితం కీలక ముందడుగు వేశారు. 1930 - 1970 మధ్యకాలం నాటి వింటేజ్ కార్లతో మ్యూజియం ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. భారతదేశంలో మరెక్కడా రవాణా మ్యూజియం లేదని వివరించారు. తాను సేకరించిన వింటేజ్ కార్లతో ఆ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించారు. తరుణ్ అభిరుచిని, మ్యూజియం ఏర్పాటు కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలను నాటి ప్రభుత్వం అభినందించింది. ఇందుకోసం ఆయనకు ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈవిధంగా 2013 డిసెంబరులో అదుతేమైన హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం ఏర్పాటైంది.

### హెరిటేజ్ ట్రాన్స్‌పోర్ట్ మ్యూజియం వాహనాలు

చరిత్రను పరిరక్షించే మార్గంగా హాబీని చూశాను : తరుణ్ థక్రాల్

"భవిష్యత్ తరాలకు భారతదేశ రవాణా రంగం ప్రస్థానం, చరిత్రను తెలియజేయాలి అనేది నా లక్ష్యం. అందుకే రవాణా మ్యూజియాన్ని ఏర్పాటు చేశాను. నా హాబీ, పట్టుదల వల్లే దీని ఏర్పాటు సాధ్యమైంది. నేను నా హాబీని ఒక వినోదంలా చూడలేదు. రవాణా రంగ చరిత్రను పరిరక్షించే అవకాశమున్న మార్గంగా దాన్ని చూశాను. అందుకే వింటేజ్ కార్ల మ్యూజియం ఏర్పాటు దిశగా అడుగులు పడ్డాయి. అలనాటి మేటి వింటేజ్ కార్లకు జీవంపోసి ఈ మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచాను. ఒకప్పుడు మనదేశంలో రోడ్లు ఇరుకుగా, వాహనాలు తక్కువగా ఉండేవి. ఇప్పుడు రోడ్లు వెడల్పుగా, వాహనాలు ఎక్కువగా ఉన్నాయి. నగరాల్లో ట్రాఫిక్ జామ్‌లు సర్వసాధారణంగా మారాయి. నాటితో పోలిస్తే నేటితరం వాహనాల్లో కొత్త టెక్నాలజీ, కొత్త ఫీచర్లు ఉంటున్నాయి" అని తరుణ్ థక్రాల్ పేర్కొన్నారు.

# బలిదానాలు వద్దు.. పోరాడి రిజర్వేషన్ సాధించుకుందాం!

తెలంగాణ ఉద్యమం మన కళ్ల ముందు జ్వాలగా దహనమైంది. ప్రతి నినాదంలో ఆవేదన, ప్రతి అడుగులో ఆత్మగౌరవం ఉప్పొంగింది. ఉద్యమంలో వేలమంది యువత త్యాగాలు, కవులు, కళాకారులు రగిలించిన సాంస్కృతిక ఉప్పెన, ప్రజల అసమాన ఐక్యత అన్నీ కలిసి ఒక కొత్త రాష్ట్రాన్ని నిర్మించాయి. అయితే, దశాబ్దం తర్వాత కూడా అదే ప్రశ్న ముందుంది. స్వరాష్ట్రం నిజంగా అణగారిన వర్గాల కలలను నెరవేర్చిందా? లేక పాత అసమానతలకు కొత్త రూపం మాత్రమే వచ్చిందా?

సేవియర్ ఆఫ్ తెలంగాణ సోల్స్.. సోనియమ్మను ప్రత్యక్షంగా కలిసిన నా జ్ఞాపకం

ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కేవలం నీళ్లు, నిధులు, నియా మకాల డిమాండ్‌గా మొదలై, సబ్బండ వరా?ల ఆత్మగౌరవ సమరంగా మారింది. ఆ పోరాటానికి తొలి నిప్పురవ్వ శ్రీకాంత చారి బలిదానం.. ఆ దృశ్యాన్ని, ఆ వేదనను మనం మర్చిపోలేం. ఆ త్యాగమే యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకం చేసింది.

ఆదివాసీల ఆత్మబంధువు.. ప్రభుత్వాన్ని కదిలించిన అధికారి!

పదేళ్ల ప్రశ్నలు..

ఆనాటి ఉద్యమ లక్ష్యం భౌగోళిక సరిహద్దుల మార్పు మాత్రమే కాదు, తరతరాలుగా నిలిచిపోయిన సామాజిక న్యాయాన్ని, పాలనలో సంపూర? భాగస్వామ్యాన్ని సాధించడం. అప్పుడు సాగరహారం, మిలియన్ మార్చ్ వంటి కార్యక్రమాలు పాలకుల గుండెల్లో గుబులు రేపాయి. సకల జనుల సమ్మెలో యావత్ తెలంగాణ సమాజం, ఉద్యోగులు, విద్యార్థులు, న్యాయవాదులు, కుల మతాలకు, పంథాలకు అతీతంగా ఏకమైంది. 1400 మందికి పైగా అమరులైయ్యారు. రాష్ట్రమంతా ఒక్కటై పోరాడితే రాష్ట్రం సిద్ధించింది. పదేళ్లు గడిచాయి.. మరి ఆ కల నెరవేరిందా? మన ప్రాణత్యాగాల ఫలితం ఏమైంది? సామాజిక న్యాయం జరిగిందా? ప్రస్తుతం రాష్ట్రంలో సామాజిక న్యాయం వెనక్కి పోయి, పాలనా పగ్గాలు మళ్లీ పాత పెత్తందారీ వర్గాల చేతిలో ఇరుక్కుపోయాయి. అందుకే, యువత తమ సొంత రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడాల్సిన దయనీయ దుస్థితి దాపురించిందా? ఈ ప్రశ్న ప్రతి తెలంగాణ బిడ్డను వెంటాడుతోంది.

విద్యార్థుల హామీలను నెరవేర్చారా?

సాయి ఈశ్వర్.. నేటి కన్నీటి సాక్ష్యం!

శ్రీకాంత చారి బలిదానం తెలంగాణకు తొలి పునాది వేస్తే, బీసీలకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ, సాయి ఈశ్వర్ చారి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించు కున్నాడు. బలిదానం తెలంగాణ పాలక వర్గాలు బీసీలకు చేసిన ఘోర అన్యాయానికి, వారి వంచనకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచిందని విమర్శకులు వాదిస్తున్నారు. ఉద్యమం ఏదైనా బలిదానంలో మాత్రం ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉంటారు. శ్రీకాంత చారి చరిత్రైతే, సాయి ఈశ్వర్ చారి నేటి కన్నీటి సాక్ష్యం. అణగారిన ఆత్మగౌరవాన్ని పాలక వర్గాలు మళ్లీ మళ్లీ కించపరుస్తున్నారని సామాజిక వాదులు ఆరో పిస్తున్నారు. తెలంగాణ జనాభాలో బీసీలు 50 నుంచి 60 శాతం వరకు ఉన్నారు. ఇంతటి సంఖ్యా బలం ఉన్న వర్గానికి రాజ్యాధికారంలో తగిన వాటా దక్కడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభా వాటా బడ్జెట్‌లో, రాజకీయ నిర?యాల్లో, పాలనా నిర?యాల్లో, ఆ వాటాలో ప్రతిబింబించడం లేదు.

ప్రేమ ఒక జ్ఞాపకం.. ఒక పోరాటం

రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడంతో..

అసలు సమస్య ఎక్కడ మొదలైందంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం జీవో 9 జారీ చేసినప్పటికీ, హైకోర్టు దానిపై స్టే విధించింది. బీసీలకు రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కావడం, బీసీలకు రిజర్వేషన్లు అవసరమని న్యాయస్థానం ముందు నిరూపించడానికి అవసరమైన బలమైన చట్టపరమైన ఆధారాన్ని (డేటా) రూపొందిం చడంలో విఫలమవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వానికి పరాజయం తప్పలేదు. ఇది ప్రభుత్వం కోరి తెచ్చుకున్న సమస్య. స్పష్టమైన రాజకీయ చిత్తశుద్ధి లేమి, న్యాయపరమైన వైఫల్యం, రాజకీయ అధికారం తమ చేతిలో లేకపోతే చట్టబద్ధమైన హక్కులు సైతం నిలబడవనే చేదు సత్యాన్ని నిరూపించింది. బీసీలకు 42% కాదు, వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా 60% రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ ఈ రాజకీయ బలహీనత నుండే పుట్టింది.

రాజ్యాధికారమే ఏకైక మార్గం!

అమరుల త్యాగాలు మనకు నిరాశను పంచడానికి కాదు. అవి మనలో పోరాట సూర్తిని రగిలించడానికి.. శ్రీకాంత చారి, సాయి ఈశ్వర్ చారిల బలిదానాలు ఒకటే విషయాన్ని బల్లగుద్ది చెబుతున్నాయి. రాజ్యాధికారంలో తగిన వాటా లేకపోతే, అన్యాయం ఆగదు. పాలనా పీఠంపై కూర్చోకపోతే, బడ్జెట్ కేటాయింపులపై, విద్య, వైద్య, ఉద్యోగ విధానాలపై మనకు ఎలాంటి నియంత్రణా ఉండదు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు జనాభాలో అత్య ధికంగా ఉన్నప్పటికీ, వారి మధ్య ఉన్న చిన్నపాటి విభేదాల కారణంగానే పాలనాధికారం కేవలం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైంది. పాలకుల కుట్రను దహనం చేయాలంటే ఐక్యత అనే అస్త్రంతో పోరాడాలి. అందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలందరూ ఏకం అవ్వడం తప్ప మరో మార్గం లేదు. బలిదానాలు వద్దు. రాజకీయ అధికార యుద్ధం చేయాలి. వెనకబడిన వర్గాల వారు కేవలం ఓటర్లుగా మిగిలిపో కూడదు. న్యాయం కోసం దేవులాడే యాచకులుగా ఉండకూడదు. చట్టాలను రాసే శాసన కర్తలుగా మారాలి, రాజ్యాధికారాన్ని స్థాపించుకోవాలి.

ఈ నినాదంతో ముందుకు వెళదాం..

ఉద్యమ వారసత్వాన్ని, వేలమంది అమరుల ఆకాంక్షలను నిజం చేసే శక్తి, సామాజిక న్యాయాన్ని స్థాపించే శక్తి, కేవలం అధికార పీఠానికే ఉంది. నువ్వే పాలకుడివి కావాలి. చట్టాలను నువ్వే రాసుకోవాలి. అధికారం సాధించినప్పుడే, అణగారిన వర్గాలకు న్యాయం వెల్లివిరిసినప్పుడే ఈ పోరాటం ఆగాలి. ఏకమై, లక్ష్యం వైపు ఉరకాలి. సరైన సమయం ఇదే. 'మన శాసనం మనమే రాసుకుందాం అనే నినాదం'తో ముందుకు సాగాలి. ఓటే ఆయుధం రాజ్యాధికారమే ఏకైక మార్గం, చివరి లక్ష్యం కావాలి

# అక్రమంగా మద్యం తరలింపు ఎస్ఐ జె. రమేష్ కేసు నమోదు

చందుర్తి,**ఆకాంక్ష డిసెంబర్ 09 :** చందుర్తి మండల పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న వ్యక్తిని ఫ్లయింగ్ స్క్వాడ్ పట్టుకుంది. రామారావు పల్లి గ్రామానికి చెందిన పెద్దిగారి మల్లేష్ తన2802 స్విఫ్ట్ డిజైర్ కారులో 15.6 లీటర్లు గల కింగ్‌ఫిషర్ బీర్ సీసాలు 24 అక్రమంగా తరలిస్తున్న సమయంలో తనిఖీల్లో బయటపడింది. మండలంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ చేపట్టిన పరిశీలనల్లో మద్యాన్ని రవాణా చేస్తున్న వాహనాన్ని నిలిపివేసి తనిఖీ చేయగా పెద్ద పరిమాణంలో మద్యం బయటపడినట్లు అధికారులు తెలిపారు. వెంటనే ఈ విషయాన్ని చందుర్తి పోలీసులకు తెలియజేయగా, ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందుర్తి ఎస్ఐ జె. రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ప్రకటించారు.ఎన్నికల వేళ అక్రమ రవాణా, ప్రజలపై ప్రభావం చూపే చర్యలు ఏవీ సహించబోమని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ఎలాంటి అక్రమాలకు అవకాశం ఇవ్వకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని వెల్లడించారు. బలిదానాలు వద్దు.. పోరాడి రిజర్వేషన్ సాధించుకుందాం!

## క్రెడిట్ కార్డ్ బిల్లు కట్టమని కస్టమర్‌ను వేధించిన బ్యాంక్! ఊహించని షాకిచ్చిన కోర్టు..



ఢిల్లీ హైకోర్టు క్రెడిట్ కార్డ్ మోసం కేసులో బ్యాంక్‌కు షాకిచ్చింది. కస్టమర్ ఫిర్యాదును నిర్లక్ష్యం చేసి, అనవసర వసూళ్లకు ప్రయత్నించినందుకు బ్యాంక్‌ను మందలించింది. బ్యాంక్ నిర్లక్ష్యానికి రూ.1 లక్ష నష్టపరిహారం, మోసపోయిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, %జ×దీ×ూ% స్కోర్‌ను సరిచేయాలని ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు క్రెడిట్ కార్డు బిల్లు విషయంలో కస్టమర్, బ్యాంక్ మధ్య తలెత్తిన వివాదంలో ఊహించని షాకిచ్చింది. బ్యాంకు తప్పుగా క్రెడిట్ కార్డ్ బిల్లు డిమాండ్ చేయడమే కాకుండా అతని ఇంటికి కలెక్షన్ ఏజెంట్‌ను పంపడం ద్వారా కస్టమర్‌పై ఒత్తిడి తెచ్చింది. ఈ కేసులో కస్టమర్ క్రెడిట్ కార్డ్ ఉపయోగించి రూ.76,777 మోసపూరిత లావాదేవీ జరిగింది. బ్యాంకుకు వెంటనే తెలియజేసినప్పటికీ అతనికి రికవరీ నోటీసు అందింది. ఈ నిర్లక్ష్యానికి కోర్టు బ్యాంకును తీవ్రంగా మందలించింది. సిటీ బ్యాంక్ ఈ కస్టమర్‌కు జనవరి 2022లో క్రెడిట్ కార్డ్ జారీ చేసింది. ఏప్రిల్ 2022లో అనేక తప్పు లాగిన్ ప్రయత్నాల కారణంగా కార్డ్ బ్లాక్ చేయబడింది. బ్యాంక్ భద్రత పేరుతో వెంటనే కొత్త కార్డ్ జారీ చేసింది, కానీ కస్టమర్ కొత్త కార్డ్‌ను అభ్యర్థించలేదని లేదా యాక్టివేట్ చేయలేదని పేర్కొన్నారు. ఈ సమయంలో అత్యంత షాకింగ్ విషయం జరిగింది. మోసగాళ్ళు కస్టమర్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను మార్చేశారు. బ్యాంక్ పాత నంబర్‌కు సందేశాలు పంపింది, కానీ కస్టమర్‌కు మార్పు గురించి తెలియదు. కొత్త నంబర్‌కు %ూ%లు పంపి, ఏప్రిల్ 6న రూ.76,777 లావాదేవీ జరిగింది. ఏప్రిల్ 12న కస్టమర్‌కు తన కార్డు స్టేట్‌మెంట్‌ను ఇమెయిల్ ద్వారా అందింది. తన పేరు మీద కొత్త కార్డు జారీ చేశారు. దాని కోసం గణనీయమైన మొత్తం ఖర్చు అయినట్లు గుర్తించారు. అతను అదే రోజు బ్యాంకు, సైబర్ సెల్ రెండింటికీ ఫిర్యాదు చేశాడు. బ్యాంకు ప్రారంభంలో దర్యాప్తు పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని తాత్కాలికంగా తిరిగి చెల్లించింది, కానీ కొన్ని నెలల తర్వాత, అది అకస్మాత్తుగా ఫిర్యాదును ముగించి, పూర్తి బ్యాలెన్స్‌తో పాటు వడ్డీ, జరిమానాలను కస్టమర్ నుంచి వసూలే చేసే ప్రయత్నం చేసింది. తమ రికవరీ ఏజెంట్‌ను సైతం కస్టమర్ వద్దకు పంపింది. ఆ ఏజెంట్ కస్టమర్‌ను బెదిరింపులకు కూడా గురి చేయడంతో కస్టమర్ కోర్టును ఆశ్రయించాడు. ఒక కస్టమర్ అనుకోకుండా %ూ% ని పంచుకున్నప్పటికీ, కార్డును వెంటనే బ్లాక్ చేయడానికి బ్యాంకు ఒక వ్యవస్థను కలిగి ఉండాలని కోర్టు స్పష్టంగా పేర్కొంది. ఫిర్యాదు పెండింగ్‌లో ఉన్నప్పుడు, బ్యాంకు జరిమానాలు, ఆలస్య రుసుములు లేదా డబ్బును తిరిగి పొందలేం. ఇంకా కలెక్షన్ ఏజెంట్లు కస్టమర్ల ఇళ్లకు వెళ్లి వారిని బెదిరించడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని కోర్టు స్పష్టంగా పేర్కొంది. కస్టమర్‌కు రూ.1 లక్ష నష్టపరిహారం చెల్లించాలని, మోసం చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, అతని స్కోర్‌ను వెంటనే సరిచేయాలని కోర్టు బ్యాంకును ఆదేశించింది.

## ఏటీఎం నుంచి డబ్బులు విత్ డ్రా చేస్తున్నారా ..? ఇది తెలియకపోతే నష్టపోతారు..!



ఏటీఎంలో చినిగిన నకిలీ రూ.500 నోట్లు బయటపడటం కలకలం రేపుతోంది. బ్యాంకు ఏటీఎంలపై ప్రజలకు నమ్మకం ఉంటుంది. ఎలాంటి నకిలీ నోట్లు ఉండవని అనుకుంటారు. కానీ ఏటీఎంల నుంచే నకిలీ నోట్లు వస్తున్న ఘటనలు వినియోగదారులను షాక్‌కు గురి చేస్తున్నాయి. త్జాజాగా.. దేశవ్యాప్తంగా నకిలీ నోట్లు కలకలం రేపుతోన్నాయి. కొంతమంది నకిలీ కరెన్సీని తయారుచేసి వాటిని చలామణిలోకి తీసుకొస్తున్నారు. అచ్చం ఓరిజినల్ నోట్ల తరహాలోనే ఇవి ఉంటున్నాయి. వీటిని చూస్తే నికిలీవి అని కూడా ఎవరికీ అనుమానం రావడం లేదు. ఇలాంటివాటిని పోలీసులు పట్టుకున్న ఘటనలు తరచూ వార్తల్లో చూస్తూ ఉంటాం. బయట షాపుల్లో అలా ఉంచితే.. ఏకంగా బ్యాంక్ ఏటీఎంల్లోనే నకిలీ నోట్లు బయటపడుతున్న ఘటనలు షాక్‌కు గురి చేస్తున్నాయి. ఏటీఎంల్లో నకిలీ నోట్లు బయటకొచ్చిన ఉదంతాలు గతంలో చాలానే చోటుచేసుకోగా.. తాజాగా అలాంటి మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఇండస్ ఇండ్ బ్యాంక్ ఏటీఎం నుంచి నకిలీ రూ.500 నోట్లు రావడం చూసి కస్టమర్లు అవాక్కయ్యారు. ఈ ఘటన పంజాబ్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పంజాబ్‌లోని జలంధర్‌లోని నకిలీ రూ.500 నోట్లు బయటపడ్డాయి. 66 అడుగుల రోడ్డులో ఉన్న ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఏటీఎం నుంచి ఒక వ్యక్తి నగదు డ్రా చేశాడు. అయితే ఏటీఎం నుంచి నికిలీ చినిగిపోయిన రూ.500 నోట్లు బయటకొచ్చాయి. ఇతడికే కాకుండా ఈ ఏటీఎం నుంచి నగదు విత్ డ్రా చేసిన మరికొంతమందికి ఇలాంటి నోట్లే వచ్చాయి. ఈ నోట్లపై ఆర్‌బీఐ రాతతో పాటు ఆకుపచ్చ గీత కూడా లేదు. దీనిపై ఏటీఎం సెక్యూరిటీ గార్డుకు కస్టమర్లు ఫిర్యాదు చేయగా.. అతడు బ్యాంకు అధికారులకు వెంటనే సమాచారం అందించాడు. దీంతో బ్యాంక్ సిబ్బంది చేరుకుని ఏటీఎంను మూసివేశారు. బాధితులకు డబ్బులు తిరిగి ఇస్తామని హామీ కూడా ఇవ్వడంతో ఇంతటితో గొడవ సద్దుమణిగింది. తొలుత ఓ వ్యక్తి రూ.10 వేలు విత్ డ్రా చేయగా.. చినిగిన నోట్లు వచ్చాయి. ఇక మరో వ్యక్తి రూ.4 వేలు డ్రా చేయగా.. అతడికి కూడా నకిలీ నోట్లు వచ్చాయి. అయితే బ్యాంకు సిబ్బంది ఈ వ్యవహారంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. ఏటీఎంలో నకిలీ, చినిగిన నోట్లు ఎలా వచ్చాయనే దానిపై సమగ్ర విచారణ జరుపుతున్నారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని నకిలీ నోట్లను అడ్డుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పాత 50 పైసల కాయిన్ ఇప్పటికీ చెల్లుతుందా..? ఆర్బీఐ నుంచి సంచలన ప్రకటన.. ఏమందంటే..?



పాత 50 పైసల నాణెం మీ దగ్గర ఉందా.. ? ఇప్పటికాలంలో అది చెల్లదని భావించి ఉపయోగించుకోవడం లేదా..? అవి చెల్లవనే ఉద్దేశంతో వ్యాపారులు కూడా కస్టమర్ల నుంచి తీసుకోవడం లేదు. అయితే తాజాగా ఆర్‌బీఐ దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కరెన్సీపై సోషల్ మీడియాలో అనేక పుకార్లు షికార్ చేస్తూ ఉంటాయి. అది చెల్లదు.. ఇది చెల్లదు అంటూ ఫేక్ ప్రచారాలు జరుగుతూ ఉంటాయి. ఈ ప్రచారాలను నమ్మి కొంతమంది వ్యాపారులు కరెన్సీని స్వీకరించరు. గతంలో కరెన్సీపై ఇలాంటి అపోహాలు చాలానే రాగా.. వీటి గురించి ఆర్బీఐ ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తోంది. అందులో భాగంగా తాజాగా మరో ప్రచారంపై కూడా ఆర్‌బీఐ స్పందించింది. నాణేలపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఒక వీడియో కూడా విడుదల చేసింది. ఇంతకు ఆర్బీఐ ఇచ్చిన క్లారిటీ ఏంటనేది ఇప్పుడు చూద్దాం. తాజాగా వాట్సప్ ద్వారా ప్రజలందరికీ నాణేలపై అపోహాలు తొలగిస్తూ ఆర్బీఐ ఒక మెస్సేజ్ పంపింది. వేర్వేరు డిజైన్ల గల నాణేలు చెల్లుతాయని, ఒకే విలువ కలిగిన వేర్వేరు డిజైన్ల గల నాణేలు ఒకే సమయంలో చెలామణిలోనే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇక 50 పైసలు, రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చట్టబద్ధమైనవి, అవన్నీ సుదీర్ఘకాలం చెలామణిలో ఉంటాయని తెలిపింది. నాణేల గురించి తప్పుదారి పట్టించే సమాచారాన్ని లేదా పుకార్లను నమ్మవద్దందంది. ఎటువంటి సందేహం లేకుండా వాటిని స్వీకరించాలని, ఈ విషయాలు అన్నీ తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని ఆర్‌బీఐ తన ప్రకటనలో తెలిపింది. వ్యాపారులు కూడా వీటిని స్వీకరించాలని సూచించింది. రూ.10 నాణేలు చెల్లవంటూ గతంలో ప్రచారం జరగ్గా.. కొంతమంది వ్యాపారులు కస్టమర్ల నుంచి తీసుకోలేదు. దీంతో అవి చెల్లుతాయని ఆర్‌బీఐ క్లారిటీ ఇచ్చినా.. ఇప్పటికీ కొంతమంది వ్యాపారులు స్వీకరించడం లేదు. ఇక పాత 50 పైసల నాణేలను కూడా తీసుకోవడం లేదు. అయితే 50 పైసల కాయిన్ కూడా చెల్లుతుందని, అవి ఏ డిజైన్‌లో ఉన్నా తీసుకోవాల్సిందేనని ఆర్‌బీఐ తాజాగా సూచించింది.

## బంగారంలో పెట్టుబడి పెట్టేవారికి బిగ్ అలర్ట్.. ఈ పని చేస్తే మీకే నష్టం



బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో సామాన్యులు గోల్డ్ కొనాలంటేనే భయపడుతున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలు, యుద్ధాలతో ఈ ఏడాదిలో బంగారం ధర ఆమాంతం పెరిగింది. రానున్న కొద్ది నెలల్లో మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకుంటే.. బంగారం ధరలు బ్రేకులు లేకుండా భారీగా పెరుగుతున్నాయి. తులం బంగారం ఈ ఏడాదిలో ఏకంగా లక్షన్నరకు చేరుకోగా.. వచ్చే ఏడాది నాటికి 30 శాతం వరకు పెరిగే అవకాశముందని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో బంగారంపై ఇన్వెస్ట్ చేసేవారు ఎక్కువైపోయారు. అంతర్జాతీయంగా ఆర్థిక అస్థిరతతో స్టాక్ మార్కెట్ల కంటే బంగారంపై పెట్టుబడులు పెట్టడం సురక్షితంగా భావిస్తున్నారు. బంగారం రేట్లు పెరగడానికి ఇదొక కారణమవుతోంది. నేరుగా బంగారం కొనుగోలు చేసి చాలామంది దాచుకుంటూ ఉంటారు. ఇక గోల్డ్ ఈటీఎఫ్‌లలో కొంతమంది ఇన్వెస్ట్ చేస్తే.. మరికొంతమంది బంగారు నాణెలు కొనుగోలు చేస్తూ ఉంటారు.

### గోల్డ్ ఈటీఎఫ్‌లు బెటర్

అయితే బంగారు ఆభరణాలు నిజమైన కొనుగోలు ధరలో 60 నుంచి 70 శాత్రమే అని కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు కో-చైర్మన్ సంజీవ్ ప్రసాద్ చెబుతున్నారు. అందులోని మిశ్రమలోహాలు, వజ్రాల పనితీరు మందకొడిగా ఉండటం వల్ల భవిష్యత్తుల్లో అమ్మాలంటే రేటు తగ్గుతుంది. ఇక ప్రాసెసింగ్ ఫీజు, విలువైన మిశ్రమాలు నష్టపోవడం వల్ల మీరు కొన్నప్పుడు కంటే బంగారం రేటు విక్రయించాలనుకున్నప్పుడు తగ్గుతుంది. వీటి వల్ల మీకు బంగారంపై అధికా రాబడి లభించదు. దీనికి బదులుగా గోల్డ్ %జుఖీ%లలో పెట్టుబడి పెట్టడం మంచి మార్గమని చెబుతున్నారు. లేదా బంగారు నాణేలు, బార్‌ల వంటి ప్రత్యక్ష పెట్టుబడులు మంచివని అంటున్నారు.

### గోల్డ్ ఈటీఎఫ్‌లు

ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్‌లో అనేక గోల్డ్ ఈటీఎఫ్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో మీరు నెలనెలా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూపంలో పెట్టుబడి పెట్టవచ్చు. దీని వల్ల మీరు డబ్బులు పొదుపు చేసుకోవడంతో పాటు భవిష్యత్తులో అధిక రాబడి పొందవచ్చు. చాలమంది ఇప్పుడు వీటిల్లోనే పెట్టుబడి పెడుతున్నారు. ఫిజికల్ గోల్డ్ కంటే వీటిల్లో ఇన్వెస్ట్ చేయడం మీకు సులువుగా ఉంటుంది.

## ఇండియాలో స్టార్ లింక్ ఇంటర్నెట్ ధరలు ఖరారు.. నెలకు ఎంతో తెలిస్తే షాక్..!




ఇండియాలో త్వరలో రానున్న స్టార్ లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ ధరలు ఖరారు అయ్యాయి. ఈ మేరకు ప్లాన్ వివరాలను స్టార్ లింక్ తన ఇండియా వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. నెలకు ఎంత చెల్లించాలనే వివరాలను అధికారికంగా ప్రకటించింది. ప్లాన్ ధరలు చాలా అధికంగా ఉన్నాయి. ఎంతంటే..? ఇండియాలో స్టార్ లింక్ ఇంటర్నెట్ ధరలు ఖరారు.. నెలకు ఎంతో తెలిస్తే షాక్..! భారతదేశంలో ప్రారంభించటానికి స్టార్‌లింక్ దాదాపు అన్ని అవసరమైన ప్రభుత్వ అనుమతులను పొందింది. ప్రస్తుతం, కంపెనీ %ూజూవీ% ఆమోదం, స్పెక్ట్రమ్ కేటాయింపు కోసం వేచి ఉంది. నివేదికల ప్రకారం.. ఈ రెండు ప్రక్రియలు 2025 చివరి నాటికి పూర్తవుతాయని భావిస్తున్నారు. స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవను దేశంలో జనవరి లేదా ఫిబ్రవరి 2026లో ప్రారంభించవచ్చు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రపంచవ్యాప్తంగా తమ శాటిలైట్ ఇంటర్నెట్ స్టార్ లింక్ సేవలను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని దేశాల్లో సేవలను ప్రారంభించగా.. త్వరలో భారత్‌లో కూడా లాంచ్ చేయనున్నారు. కొత్త ఏడాది ప్రారంభంలో ఇండియాలో సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలుస్తోంది. ఈ లోపు దేశంలోని అనేక సిటీల్లో గ్రౌండ్ స్టేషన్లను స్టార్ లింక్ సిద్ధం చేసుకుంటోంది. సిగ్నల్స్‌ను మెరుగుపర్చి వేగవంతైన ఇంటర్నెట్ అందించేందుకు ఇవి సహాయపడతాయి. ఇంటర్నెట్ లేని గ్రామాల్లో స్టార్ లింక్‌ను ప్రవేశపెట్టనున్నట్లు ఈ నెలలోనే ఎలాన్ మస్క్ ప్రకటించారు. హోమ్ బ్రాడ్‌బ్యాండ్ అంతరాయం కలిగి ఉన్న రాష్ట్రాల్లో తొలుత తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేశారు.

### స్టార్ లింక్ ఇంటర్నెట్ ధరలు

తాజాగా స్టార్ లింక్ తన వెబ్‌సైట్‌లో ఇండియాలో తమ ధరలను పొందుపర్చింది. దీని ప్రకారం రెసిడెన్షియల్ ప్లాన్ నెలకు రూ.8,600గా నిర్ణయించారు. ఇక యాంటీనా, రౌటర్ కిట్, వన్ టైమ్ హార్డ్‌వేర్ ఖర్చు రూ.34 వేలుగా ఉంది. స్పేస్ ఎక్స్ ఉపగ్రహ నెట్‌వర్క్‌కి అనుసంధానం కావడానికి హార్డ్ వేర్ అవసరమని స్టార్ లింక్ చెబుతోంది. అలాగే ఆన్‌లిమిటెడ్ ఇంటర్నెట్‌తో 30 రోజులు ట్రయల్ పీరియడ్ ఇవ్వనున్నారు. ఒకవేళ కనెక్టివిటీ పట్ల మీరు సంతోషంగా లేకపోతే బయటకి రావచ్చు.

### బిజినెస్ ప్లాన్ ధరలు..?

ఇక వ్యాపారుల కోసం అందించే ఇంటర్నెట్ సర్వీస్ ధరలను స్టార్ లింక్ ఇంకా వెల్లడించలేదు. నియంత్రణ అనుమతులు, రోల్ అవుట్ ప్లాన్లపై చర్చించిన తర్వాత ధరలను నిర్ణయించనున్నారు. ఇతర దేశాల్లో బిజినెస్ ప్యాకేజీలు అధిక వేగాన్ని కలిగి ఉన్నాయి. మారుమూల ప్రాంతాల్లోని కంపెనీలు, పరిశ్రమలకు ఈ ఇంటర్నెట్ ఉపయోగపడే అవకాశముంది.

### గ్రామాలు టార్గెట్..?

అసలు ఇంటర్నెట్ సౌకర్యం లేని మారుమూల గ్రామాలను స్టార్ లింక్ టార్గెట్ చేసింది. గ్రామాల్లోని గృహాలు, చిన్న వ్యాపారుల లక్ష్యంగా ముందుకెళ్లనుంది. బ్రాడ్‌బ్యాండ్, ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లలో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలపై దృష్టి పెట్టనుంది. కొండ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు, హైవే పట్టణాలలోని కుటుంబాలకు చేరువ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది స్టార్ లింక్. అయితే స్టార్ లింక్ ఇంటర్నెట్ ధరలు అధికంగా ఉండటంతో ఇండియాలో స్పందన ఎలా ఉంటుందనేది చర్చనీయాంశంగా మారింది.

## ఈ రైల్లో మీకు మూడు పూటల ఫుడ్ ఫ్రీ.. ఇది ఏ రూట్‌లో ప్రయాణిస్తుందో తెలుసా?




భారతీయ రైల్వేలలో ఉచిత ఆహారం అందించే ఏకైక రైలు సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలు అమృత్‌సర్ నుండి నాందేడ్ వరకు ప్రయాణికులకు లంగర్ ద్వారా ఉచిత అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం అందిస్తుంది. గత మూడు దశాబ్దాలుగా ఈ సేవ లక్షలాది మందికి ఉపయోగపడుతుంది. సిక్కు మత ప్రదేశాలను కలిపే ఈ రైలులో ప్రతిరోజూ 2,000 మందికి పైగా ఉచిత భోజనం తింటారు. భారతీయ రైల్వేలు ప్రపంచంలోని అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లలో ఒకటి. ఇది రోజుకు దాదాపు 13,000 ప్యాసింజర్ రైళ్లను నడుపుతుంది. అంటే ప్రతిరోజూ లక్షలాది మంది రైలులో ప్రయాణిస్తారు. మీరు రైల్లో ఎక్కువ దూరం ప్రయాణిస్తుంటే, మీరు ఇంటి నుండి ఆహారాన్ని వెంట తెచ్చుకుంటారు. కొంతమంది రైలులో ఆహారాన్ని కూడా కొంటారు. అయితే, రైలులో వేడి భోజనాన్ని ఆస్వాదించడానికి మీరు ధర చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రయాణీకులకు ఉచిత ఆహారాన్ని అందించే ఒక రైలు భారతీయ రైల్వేలో ఉందని మీకు తెలుసా..? ఈ ఉచిత ఆహారం ఎలా ఇస్తారు..? ఈ రైలు ఏ మార్గంలో నడుస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.

### ఏ రైలులో ఆహారం ఉచితంగా లభిస్తుంది?

ఆ రైలు పేరు సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ (12715). భారతీయ రైల్వేలలో ఉచిత భోజనం అందించే ఏకైక రైలు ఇదే. సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ దాని 2081 కిలోమీటర్ల ప్రయాణంలో ప్రయాణీకులకు ఉచిత అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం అందిస్తుంది. సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌లో గత మూడు దశాబ్దాలుగా ఉచిత ఆహారం అందించబడుతోంది. ఇది లంగర్ (కమ్యూనిటీ కిచెన్) ద్వారా సాధ్యమవుతుంది. ప్రయాణికులు ఎటువంటి రద్దీ లేకుండా తినడానికి వీలుగా రైలు తగినంత సమయం ఆగుతుంది. లంగర్‌లో పాల్గొనడానికి ప్రయాణీకులు తరచుగా తమ సొంత పాత్రలను వెంట తెచ్చుకుంటూ ఉంటారు. ఇందులో ఆకు కూరలు, పప్పులు, ఇతర కూరగాయలు వంటి రుచికరమైన శాఖాహార ఆహారం ఉంటుంది.

### సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ (12715) ఏ మార్గంలో నడుస్తుంది?

సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ అమృత్‌సర్, నాందేడ్ మధ్య నడుస్తుంది. ఈ రైలు రెండు ముఖ్యమైన సిక్కు మత ప్రదేశాలను కలుపుతుంది. అమృత్‌సర్‌లోని శ్రీ హర్మందిర్ సాహిబ్, నాందేడ్‌లోని శ్రీ హజూర్ సాహిబ్. సచ్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ 39 స్టేషన్లలో ఆగుతుంది. ఈ మార్గంలోని ఆరు స్టాప్‌లలో ప్రయాణీకులకు ఉచిత భోజనం అందిస్తారు.. రైలుకు దాని స్వంత ప్యాంట్రీ కూడా ఉంది. కానీ ప్రతి ప్రయాణీకుడికి లంగర్ వడ్డిస్తారు. దాదాపు 2,000 మంది ప్రతిరోజూ ఉచిత భోజనం తింటారు. ఉచిత లంగర్ సేవ దాదాపు 30 సంవత్సరాల క్రితం 1995లో ప్రారంభించబడింది. అప్పటి నుండి లక్షలాది మంది ప్రయాణికులకు ఆహారాన్ని అందిస్తోంది.

## టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకునేవారు ఈ విషయాలు ఖచ్చితంగా తెలుసుకోండి.. లేకపోతే నష్టపోతారు జాగ్రత్త



టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకువారి సంఖ్య ఇటీవల భారీగా పెరిగిపోయింది. ఇంతకముందు కూడా ఈ పాలసీలు ఉన్నా ఎక్కువమంది తీసుకునేవారు కాదు. కానీ ఇటీవల వీటివైపు ఎక్కువమంది మొగ్గు చూపుతున్నారు. టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకునేటప్పుడు తెలుసుకోవాల్సిన విషయాలు ఏంటి అనేది ఇప్పుడు చూద్దాం. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక టర్మ్ ఇన్స్యూరెన్స్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. కుటుంబసభ్యుల భద్రత కోసం అనేకమంది ఇప్పుడు వీటిని తీసుకుంటున్నారు. కొంతమంది మెడికల్ టెస్టులు నిర్వహించి టర్మ్ ఇన్స్యూరెన్స్ ఇస్తుండగా.. మరికొన్ని బీమా సంస్థలు ఎలాంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించకుడానే టర్మ్ ఇన్స్యూరెన్స్‌లు అందిస్తున్నాయి. టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకున్నవారు అకాల మరణం చెందితే కుటుంబసభ్యులకు డబ్బులు చెల్లిస్తారు. అదే పాలసీ గడువు ముగిసే సమయానికి పాలసీదారుడు బ్రతికి ఉంటే ఎలాంటి డబ్బులు రావు. కానీ ఇప్పుడు మార్కెట్లో ప్రీమియం తిరిగి చెల్లించే టర్మ్ ఇన్స్యూరెన్స్ పాలసీలు కూడా ఉన్నాయి.

### టర్మ్ ఇన్స్యూరెన్స్‌కు పెరుగుతున్న డిమాండ్

టర్మ్ ఇన్స్యూరెన్స్‌కు ఇటీవల డిమాండ్ బాగా పెరుగుతోంది. కూటుంబానికి ఆర్థికంగా భద్రత కల్పించేందుకు చాలామంది వీటిని తీసుకుంటున్నారు. బ్యాంకులతో పాటు మరికొన్ని ప్రైవేట్ బీమా సంస్థలు టర్మ్ ఇన్స్యూరెన్స్ పాలసీలు అందిస్తున్నాయి. ఈ పాలసీల్లో ప్రీమియం తక్కువగా ఉండటంతో పాటు బీమా కవరేజీ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకునేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపిస్తున్నారు. ఇక బీమా కవరేజీతో పాటు వ్యవధి ముగిశాక ప్రీమియం తిరిగి చెల్లించే పాలసీలు కూడా చాలానే ఉన్నాయి. కాకపోతే వీటి ప్రీమియం ఎక్కువగా ఉంటుంది. సాధారణ వాటితో పోలిస్తే రీఫండ్ వచ్చే వాటికి రెండింతల ప్రీమియం అధికంగా ఉంటుంది.

### వీటిని పరిశీలించండి

టర్మ్ ఇన్స్యూరెన్స్ తీసుకునేటప్పుడు ఆయా కంపెనీల క్లెయిమ్ సెటిల్‌మెంట్ల రేషియోను చెక్ చేసుకోండి. క్లెయిమ్స్ త్వరగా పరిష్కరించే కంపెనీలను మాత్రమే ఎంచుకోండి. ప్రీమియం రీఫండ్ చెల్లించే సమయంలో అదనపు ఛార్జీలు ఏమైనా వసూలు చేస్తున్నాయనేది కూడా పరిశీలించుకోవాలి. ఇందుకోసం పాలసీ డాక్యుమెంట్లను క్లియర్‌గా చదవాలి. ఇక యాక్సిడెంటల్ డెత్, క్రిటికల్ ఇల్‌నెస్, డిసేబిలిటీ బెనిఫిట్ ఉన్న పాలసీలను ఎంచుకోవడం మంచిది. ప్రీమియం సంవత్సరానికి ఒకసారి చెల్లిస్తారా..? ఆరు నెలలకు ఒకసారి చెల్లిస్తారా? లేదా నెలనెలా చెల్లిస్తారా? అనేది క్షూడా ముఖ్యం.

## రైస్ కార్డుదారులకు గుడ్‌న్యూస్.. రాగులు, గోధుమ పిండి పంపిణీపై మంత్రి నాదెండ్ల కీలక వ్యాఖ్యలు



ఏపీలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డుల్లో అనేక మార్పులు తీసుకొస్తుంది. రేషన్ సరఫరాలో నూతన సంస్కరణలు ప్రవేశపెడుతోంది. పేదలకు ఉచితంగా బియ్యంతో పాటు అనేక నిత్యావసర సరుకులు అందిస్తోంది. అందులో భాగంగా తాజాగా ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ కార్డు దారులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇవాళ ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. జనవరి 1 నుంచి రైస్ కార్డుదారులందరికీ రాగులు, గోధుమ పిండి పంపిణీ చేస్తామని తెలిపారు. దీనికి తగిన సహకారం అందిస్తామని కేంద్ర తెలిపిందని అన్నారు. పౌష్టిక ఆహారంలో ఇది ఒక మెరుగైన పరిస్థితి అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సందర్భాల్లో ఆహారంలో న్యూట్రీషన్ వ్యాల్యూ పెంచుకునే విధంగా మనలో మార్పులు తీసుకురావాలని ఆయన ఎప్పుడూ ప్రస్తావిస్తుంటారని వెల్లడించారు. అందులో భాగంగానే రాగులు, గోధుమ పిండి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే చక్కెర, బియ్యంతో 29,752 షాపుల్లో జనవరి 1 నుంచి ఇవి కూడా అందిస్తామని క్లారిటీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే పౌరసరఫరాల శాఖకు సంబంధించి ఢిల్లీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి వివరించినట్లు తెలిపారు. పీడీఎస్ బియ్యం సరఫరాలో క్యూఆర్ కోడ్ విధానం అమలు చేసి.. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.

## తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటనపై పార్లమెంటులో వాయిదా తీర్మానం



తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటనపై పార్లమెంటులో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు వైసీపీఎంపీ మద్దిల గురుమూర్తి లోక్ సభలో అడ్జర్న్ మెంట్ మోషన్ నోటీసు ఇచ్చారు. సోమవారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో చోటుచేసుకున్న లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిల్, డ్రగ్స్ ఘటనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చినట్లు ఎంపీ పేర్కొన్నారు. బీఈడీ మొదటి సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థినిని అదే వర్సిటీలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగికంగా వేధించారని సభలో తెలిపారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని బెదిరించారన్నారు. అది అత్యంత హేయమ చర్యగా అభివర్ణించారు. దళిత విద్యార్థినిపై ఇటువంటి దురాగతం జరగడం పట్ల పార్లమెంట్ వేదికగా ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాల్సిన గురువులే ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం తిరుపతి ప్రతిష్టకు దెబ్బతీస్తోందని ఎంపీ పేర్కొన్నారు. స్క్రబ్ టైఫస్ పై ఆందోళన వద్దు : ఏపీ ఆరోగ్యశాఖ ఇదిలా ఉండగా వర్సిటీ హాస్టల్ తనిఖీల్లో 20 గంజాయి ప్యాకెట్లు బయటపడటం క్యాంపస్ భద్రతా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఎంపీ గురుమూర్తి ఆరోపించారు. సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులు మాదకద్రవ్యాలకి లోనవడం అత్యంత ఆందోళనకరమని, దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని అన్నారు. బాలికలు, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు రక్షణ లేకపోవడం అత్యంత బాధాకరమని వివరించారు. ఈ ఘటనలపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్యాంపస్ భద్రతను బలోపేతం చేసి డ్రగ్-ఫ్రీ వాతావరణాన్ని ఏర్పరచాలని ఎంపీ గురుమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ విషయంపై సీరియస్ గా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా చర్యలను చేపట్టింది. వర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడికి యత్నించింది ఎవరైనా ఉపేక్షించేది లేదని ఇప్పటికే రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను తిరుపతి ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. పూర్తిస్థాయి విచారణ కోసం పోలీసుల బృందం ఒడిశాకు వెళ్లడంతో త్వరలోనే తదుపరి చర్యలకు పోలీసులు ఉపక్రమించనున్నారు.

## వ్యక్తులు శాశ్వతం కాదు, పార్టీ శాశ్వతం : కార్యకర్తల సమావేశంలో లోకేశ్

### టీడీపీకి చంద్రబాబే సేనాధిపతి - మనమంతా సైనికులం - పదిహేనేళ్లపాటు కూటమిగానే ముందుకెళ్తామన్న లోకేశ్?



మిస్‌ఫైర్, క్రాస్‌ఫైర్, విడాకులు వంటివి మన పార్టీలో ఉండవని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. టీడీపీకి వ్యక్తులు శాశ్వతం కాదని, కార్యకర్తలే బలమని పేర్కొన్నారు. రాబోయే పదిహేనేళ్లు పొత్తుతోనే ముందుకెళ్తామని స్పష్టం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో పాలకొండ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, పార్టీ నేతలతో గురువారం రాత్రి ఆయన మాట్లాడారు. తిరుమల పరకామణిలో రూ.50 కోట్లు చోరీ చేస్తే అది చిన్నదంటున్న జగన్‌ను దేవుడే చూసుకుంటాడని లోకేశ్? అన్నారు. వైఎస్సార్?సీపీ వాళ్లు మెగా డీఎస్సీపై చాలా కేసులు పెట్టినప్పటికీ చిత్తశుద్ధితో 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని అన్నారు. వైఎస్సార్?సీపీ ఐదేళ్ల పాలనలో సాధించలేని విశాఖ రైల్వేజోన్‌ను కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే సాధించిందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు, నేను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలను కలిశాకే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. అధికారంలోకి రావడానికి దశాబ్దాలుగా ఎత్తిన పసుపుజెండా దించకుండా కష్టపడిన ప్రతి కార్యకర్త శ్రమ దాగి ఉందని గుర్తు చేశారు. 2019-24 నడుమ సైకో పాలన చూశాం, బయటకు రావాలంటే గేట్లకు తాళ్లుకట్టారు, నాపై ఎస్సీ,ఎస్టీ కేసులు, హత్యాయత్నం కేసులు పెట్టారు. యువగళం పాదయాత్ర చేస్తుంటే జీఓ 1 తెచ్చారు. అయినా నేను తగ్గలేదని లోకేశ్ పేర్కొన్నారు. కరుడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి: ప్రతిపక్షంలో ఉండగా అంజిరెడ్డి తాత నామినేషన్ పత్రాలు లాక్కునేందుకు ప్రయత్నిస్తే తొడగొట్టి మరీ నామినేషన్ వేశారని లోకేశ్ అన్నారు. అదే విధంగా పల్నాడులో మంజులపై ప్రత్యర్థులు దాడి చేసినా సరే పోలింగ్ బూత్ వద్ద వైఎస్సార్సీపీ రిగ్గింగ్?ను అడ్డుకున్నారు. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి అని లోకేశ్ పేర్కొన్నారు. పల్నాడులో తోట చంద్రయ్య అనే కార్యకర్తను మెడపై కత్తిపెట్టి వారి నాయకుడికి జై కొట్టమంటే జై టీడీపీ, జై చంద్రబాబు అని ప్రాణాలు వదిలారని, చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విధంగా 94 శాతం సీట్లను సాధించడం వెనుక మీ అందరి కష్టం, చెమట దాగి ఉన్నాయని లోకేశ్? అన్నారు. వేదికపై ఉన్న నాయకులందరం అదృష్టవంతులమని, అయిదేళ్లు మీరు మా వెంట నిలిచారని, నాయకులు వెళ్లిపోయినా కార్యకర్తలే అండగా నిలిచారని అన్నారు. చంద్రబాబుని 53రోజులు జైల్లో పెడితే అండగా నిలబడి బయటకొచ్చి పోరాడింది కార్యకర్తలేనని, అందుకే పార్టీ మీకు రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఇంత అద్భుతమైన కార్యకర్తలు టీడీపీకి మాత్రేమే సొంతమని, ఒక్క పిలుపు ఇస్తే సైన్యంలా తరలివచ్చే కేడర్ మనకే సొంతమని అన్నారు. అలక జబ్బుతో నష్టపోతున్నాం పార్టీలో చిన్నచిన్న సమస్యలు ఏవైనా ఉంటే చర్చించుకుని మనలో మనమే చర్చించుకుని పరిష్కరించుకుందామని లోకేశ్ కార్యకర్తలకు సూచించారు. కలిసికట్టుగా ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. అలక జబ్బు పార్టీలో ఉందని, మనమే దానివల్ల నష్టపోతున్నామని చురకంటించారు. గ్రూపు రాజకీయాలు విడనాడాలని హితవు పలికారు. మనందరికీ చంద్రబాబు సేనాధిపతని.. సైనికులుగా ఆయన వెంట నడవాల్సిన బాధ్యత మనపై ఉందని తేల్చిచెప్పారు. టీడీపీ కార్యకర్త కోరుకునేది గౌరవం మాత్రమేనన్నారు. ప్రతి పనికి లోకేశ్, ఎమ్మెల్యేలు ఫోను చేయాలంటే కుదరదని, చట్టబద్ధంగా ఉన్న ఏ పని అయినా కార్యకర్తలు చెబితే అధికారులు చేయాల్సిందేనని సూచించారు. మైటీడీపీ యాప్ ద్వారా క్యాడర్‌కు బాధ్యతలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి, విప్ జగదీశ్వరి, ఎమ్మెల్యే విజయచంద్ర పాల్గొన్నారు.


## నేడు 'తెలంగాణ విజన్ డాక్యుమెంట్ -2047' ఆవిష్కరణ



విశ్వ వేదికపై తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఘనంగా చాటేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఫ్యూచర్ సిటీలో సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరుగుతున్న అంతర్జాతీయ ఆర్థిక సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 44కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు సమ్మిట్ కు హాజరయ్యారు. పోలీస్ శాఖ భారీ భద్రతా చర్యలు చేపట్టింది. సమ్మిట్ తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులు..భవిష్యత్తు కార్యక్రమాలకు సంబంధించి 12 అంశాలపై నిపుణులతో చర్చలు జరిగాయి. రెండో రోజైన మంగళవారం 'తెలంగాణ విజన్ డాక్యుమెంట్ -2047' ఆవిష్కరించనున్నారు. అదిరిపోయే రీతిలో ఏర్పాట్లు.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తోంది. సుమారు 2 వేల మంది దేశ, విదేశాలకు చెందిన అతిరథ మహారథులు సమ్మిట్‌కు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అత్యాధునిక హంగులతో ఏర్పాట్లు చేసింది. అతిథులకు స్వాగతం మొదలుకుని వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించేందుకు అధికారులను ప్రత్యేకించి నియమించింది. తెలంగాణ రుచులతో కూడిన వంటకాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఫ్యూచర్ సిటీ మోడల్ కు సంబంధించి ఓ స్పెషల్ వీడియోను ప్రభుత్వం రూపొందించి ఈ సందర్భంగా విడుదల చేసింది. రాష్ట్ర ప్రగతికి సంబంధించి సమ్మిట్ ప్రారంభంలోనే ప్రదర్శించిన స్పెషల్ సాంగ్ సైతం అందరినీ ఆకట్టుకుంది. ప్రభుత్వం చేసిన ఏర్పాట్ల పట్ల సమ్మిట్ కు వచ్చిన అతిథులు సంతృప్తి వ్యక్తం చేశారు. సమ్మిట్‌ను రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. సమ్మిట్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతోపాటు హీరో నాగార్జున, వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. గ్లోబల్ సమ్మిట్‌లో ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ కారు ఆవిష్కరణ.. కొద్ది దూరం కారు నడిపిన సీఎం రేవంత్ ఆకట్టుకున్న సీఎం ప్రసంగం.. సమ్మిట్ వేదికపై పలువురు ప్రముఖులు ప్రసంగించి రాష్ట్ర ప్రభుత్వం చొరవను అభినందించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం గొప్ప విషయమని, తెలంగాణ విజన్ ను ఈ సమ్మిట్ ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం సైతం ఆద్యంతం ఆకట్టుకుంది. చైనాలోని గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్?ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ మూడు జోన్లుగా పిలుచుకుంటున్నామని తెలిపారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ లు తమకు ఆదర్శమని, 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని చేరుకుంటామని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పొరపాట్లకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పెట్టుబడుల రైజింగ్.. తొలి రోజు సమ్మిట్ లో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. వచ్చే పదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ట్రంప్ మీడియా ప్రకటించింది. ఫ్యూచర్ సిటీలో జూ పార్క్? ఏర్పాటుకు ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ నిర్వహించే వంతారా సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే విన్ గ్రూప్ ఇండస్ట్రీస్ రూ.27 వేల కోట్లతో, ఏజీఐడీసీ సంస్థ రూ.70 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. రూ.1.60 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి విద్యుత్ సంస్థలతో భారీ స్థాయిలో ఒప్పందాలు జరిగాయి. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని, రానున్న రోజుల్లో మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆదాని గ్రూప్ ప్రకటించింది. రెండో రోజు మరిన్ని కంపెనీలు పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకోనున్నాయి.

## దేశ ఐక్యతకు చిహ్నం 'వందేమాతరం'- లోక్?సభలో ప్రధాని మోదీ

### వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో చర్చ- లోక్‌సభలో చర్చను ప్రారంభించిన ప్రధాని మోదీ




వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛ కోసం జపించిన మంత్రం కాదని, భరత మాతను వలసవాద అవశేషాల నుంచి విముక్తి చేయడానికి రూపొందించిన పవిత్ర యుద్ధ నినాదమని ప్రధాని మోదీ అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో మోదీ చర్చ ప్రారంభించిన ఆయన, ఏడాది పొడవునా వందేమాతరం వేడుకలు జరుపుకొంటున్నట్లు వివరించారు. ఇవాళ్టి చర్చలు భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్న ప్రధాని, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తి, ప్రేరణనను ఇచ్చిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో మనం భాగం కావడం గర్వకారణమన్నారు."జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఏడాది పొడవునా వేడుకలు జరుపుకొంటున్నాం. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో భారతీయుల గళం. ఈ చర్చలో పాల్గొనడం నాకు గర్వకారణం. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో ప్రేరణ కలిగించింది. వందేమాతరాన్ని వికసిత్ భారత్‌కు సంకల్పంగా తీసుకున్నాం. 1857 తర్వాత స్వాతంత్ర్య సమరయోధులపై ఒత్తిడి పెంచారు. ఒత్తిడి పెరిగినా వెనక్కి తగ్గకుండా వందేమాతరం రచించారు. స్వాతంత్ర్య ఉద్యమ ప్రతి సమయంలో వందేమాతరం వినిపించింది. దేశ ఐక్యతకు చిహ్నంగా వందేమాతరం నిలిచింది. దేశాన్ని అనేక ముక్కలు చేసేందుకు ఆంగ్లేయులు శతవిధాలా ప్రయత్నించారు. భారత్ అనేక ముక్కలు కాకుండా వందేమాతర నినాదం సాయం చేసింది. వందేమాతర నినాదం బ్రిటిషర్లకు సింహస్వప్నంగా మారింది. భారత్ నలువైపులా వందేమాతర నినాదం మారుమోగింది. మాతృభూమి దాస్య శృంఖలాలు తెంచేందుకు కీలకంగా మారింది. వందేమాతరం ఆజాద్ భారత్‌కు విజన్‌గా మారింది. పాలనలో భారతీయుల శక్తి సామర్థ్యాలపై సందేహం వెలిబుచ్చారు. కష్టసమయంలో ప్రజలకు దారిదీపంగా వందేమాతరం నిలిచింది. మనదేశం జ్ఞానం, సమృద్ధికి మారుపేరు. వందేమాతరం గేయం శత్రువుల చెవుల్లో మారుమోగింది."ఏనరేంద్ర మోదీ, ప్రధానమంత్రి వందేమాతరం రచించిన సమయంలో భారతదేశంలోని ప్రతీ ఇంట్లో బ్రిటిష్ జాతీయ గీతమైన గాడ్ సేవ్ ద క్వీన్‌ను ఆలపించేలా చేయాలని యత్నించారని మోదీ గుర్తుచేశారు. వందేమాతరానికి 50 ఏళ్లప్పుడు దేశం బ్రిటిష్ పాలనలో ఉందని, అది వందేళ్లు పూర్తిచేసుకున్నప్పుడు దేశం ఎమర్జెన్సీలో ఉందని వివరించారు. ఆ విధంగా బెంగాల్ మేధో సంపత్తి దేశానికి ప్రేరణనిచ్చిందన్న మోదీ, బ్రిటిష్ దాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్రతో విభజించు పాలించు విధానాన్ని తీసుకువచ్చారని తెలిపారు. 1905లో వారు బెంగాల్‌నైతే విభజించారు, కానీ వందేమాతరం ఒక దృఢమైన రాయిలా నిలిచి దేశ ఐక్యతకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. "బంగాల్ ఐక్యతకు వందేమాతర గేయం పాత్ర ఎనలేనిది. వందేమాతర నినాదం ఉచ్చరించకూడదని నిషేధం విధిచారు. నిషేధం, ఆజ్ఞలు పట్టించుకోకుండా ప్రజలు పోరాటం చేశారు. బంగాల్ వీధుల్లో ప్రారంభమై దేశప్రజల నినాదంగా మారింది. ఆఖరికి చిన్నారులు కూడా వందేమాతర నినాదాలు చేశారు. వందేమాతరం నినాదాలు వినలేక ఆంగ్లేయులు దారుణాలకు ఒడిగట్టారు. దేశంలో అనేకచోట్ల ఉద్యమకారులను కఠినంగా అణచివేశారు. వందేమాతరం నినాదాలు చేస్తూ ఎందరో ప్రాణాలు అర్పించారు. ఉరిశిక్ష అమలుచేసే ముందూ వందేమాతరం నినాదాలు చేశారు." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలోనే వందేమాతరం గేయంపై కవితలు చదివి వినిపించారు. వందేమాతర జాతీయ గీతంపైనా కాంగ్రెస్?, జవహర్ లాల్ నెహ్రూ దాడి చేశారని మోదీ ఆరోపించారు. వందేమాతరం ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని జవహర్ లాల్ నెహ్రూ భావించారని ప్రధాని అన్నారు.

## అమ్మేది లేదంటూనే అదానీ చేతిలో పెడుతున్నారు : వైయస్ షర్మిల



విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మేది లేదని చెబుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్లాంట్ ను మెల్లగా అదానీ చేతిలో పెడుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆరోపించారు. ఎక్స్ వేదికగా తన కేంద్ర ప్రభుత్వంపై విమర్శల వర్షాన్ని గుప్పించారు. విశాఖపట్నం స్లీట్ ప్లాంట్ విషయంలో బిజెపి రెండు నాల్కల ధోరణి అవలంబిస్తోందని షర్మిల అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని ఒకవైపు చెబుతోంది.. ప్లాంట్ ను ఎట్టి పరిస్థితుల్లో అమ్మేది లేదని అంటోందని.. విశాఖ ఉక్కు సంస్థను ఆదుకుంటామని చెబుతోందని అన్నారు. కానీ మరో వైపు చాపకింద నీరులా ప్రైవేటీకరణ వైపు పావులు కదుపుతూ అదానీ చేతిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి, కార్మికుల ఆగ్రహాన్ని చల్లబరచడానికి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారన్నారు. తెర ముందు గొప్పగా మాటలు మాట్లాడుతూ తెర వెనుక అదానీ చేతిలో ప్లాంట్ ను పెట్టేందుకు స్కెచ్చులు వేస్తున్నారని ఆరోపించారు. స్క్రబ్ టైఫస్ పై ఆందోళన వద్దు : ఏపీ ఆరోగ్యశాఖ ప్రధానమంత్రి సైలెంట్ కిల్లింగ్ విధానాన్ని అవలంబిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ లోని ఉద్యోగులకు ఒక్కొక్కరిగా తప్పిస్తున్నారని విమర్శించారు. కొత్త నియామకాలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అడ్డికి పావుసేరు లెక్కన ప్లాంట్ భూములను అదానీకి ధారాదత్తం చేయ చూస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కుకు ఉరి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని వనరులను ఒక్కొక్కటిగా అదానీకి అప్పగిస్తూ రాష్ట్రాన్ని అదానీ ప్రదేశ్ గా మార్చాలని చూస్తున్నారంటూ విమర్శనాస్త్రాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఎక్కుపెట్టారు. విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మే కుట్రలో కూటమి పార్టీల నేతలు క్రియాశీలురైతే ప్రధానమంత్రి అందుకు కర్త అని ఆరోపణలను గుప్పించారు. ఒక చేత్తో సాయం చేస్తున్నట్లు నటిస్తూ మరో చేత్తో గుంజుకుంటున్నారని అన్నారు. పొమ్మనలేక పొగబెట్టుతున్న చందాన నష్టాల సాకు చూపి ఉద్యోగులను వేధిస్తున్నారని వైయస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. పనికొద్ది జీతమని ప్రపంచంలో లేని రూల్స్ ను పెడుతున్నారన్నారు. టెండర్ల పేరుతో ముక్కలుగా కోసి విడిభాగాలుగా అమ్మకానికి పెట్టి, ప్రతి అడుగూ ఆదానీకి దగ్గర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్టీల్ ఉత్పత్తికి కావాల్సిన ముడి సరుకులను ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్నారని.. ఇంత చేస్తూ స్టీల్ ప్లాంట్ పై చిత్తశుద్ధి ఉందని గొప్పలు చెప్పడానికి బీజేపీకి ఏ మాత్రం మొహమాటం లేకుండా పోయిందన్నారు. దిష్టి రాజకీయం..! పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ వేదికగా ప్రధానమంత్రి ప్రకటన చేయాలన్నారు. తెలుగువారి ఆత్మగౌరవంపై గౌరవం ఉంటే అదానీకి కట్టబెట్టే ప్రయత్నం విరమించుకోవాలన్నారు. విశాఖ స్టీల్ ను ఎస్ఏఐఎల్ లో విలీనం చేస్తున్నట్లు హామీనివ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రకటన చేయించాలని పిలుపునిచ్చారు.

## 18 నెలల్లో ఏపీలో ఏ ఒక్క రంగంలో అభివృద్ధి లేదు: బొత్స




విద్యా, వైద్యం అనేవి ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలని.. దురదృష్ట శాత్తు కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ అంశంతో పాటు పలు సమస్యలపై సోమవారం ఆయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో మీడియాతో మాట్లాడారు. %ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేట్పురం చేయాలన్న నిర్ణయం వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు కార్యక్రమాన్ని చేపట్టాం. ఈనెల 10వ తేదీన సేకరించిన సంతకాలను ఆయన జిల్లాల కేంద్ర కార్యాలయాలకు తరలిస్తాం. 15వ తేదీన జిల్లాల నుంచి సేకరించిక సంతకాల పేపర్లను పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తరలిస్తాం. ప్రభుత్వం ప్రైవేట్ కాంట్రాక్టర్లకు తన తాబేదార్లకు మెడికల్ కళాశాల కట్టుపెట్టి ప్రయత్నం చేస్తోంది. రానున్న కాలంలో వైద్యం ప్రైవేటు చేతుల్లోకి పూర్తిగా వెళితే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతారు... గడచిన 18 నెలల్లో ప్రభుత్వం ఏ రంగంలోనూ వృద్ధి సాధించలేదు. 18 నెలల్లో ఎన్ఆర్ఈజీఎస్లో ఏడు కోట్ల పని దినాలు తగ్గించారు. ప్రభుత్వం ఉపాధి కల్పించలేకపోతోంది. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పేదలకు పని దినాలు కల్పించలేని ఈ ప్రభుత్వం.. అద్భుతమైన ఉద్యోగాలు కల్పిస్తామని ఎలా హామీ ఇస్తుంది?. పేరెంట్స్ మీటింగ్ జరిగిన పాఠశాలలు ఐదేళ్ల క్రితం ఎలా ఉన్నాయో?.. ఇప్పుడు ఎలా ఉన్నాయో చంద్రబాబు గమనించారా.?. రాష్ట్రంలో సాగయ్యే ఈ పంటకు కనీస మద్దతు ధర లేదు. రైతులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాలు ఈ ప్రభుత్వంలో సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మంత్రులు అకౌంటబిలిటీతో మాట్లాడాలి. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయింది. గడచిన 18 నెలల్లో రాస్తున్న క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిపోయింది. హత్యలు, మానభంగాలు చిన్నారులపై అఘాయిత్యాలు ఎక్కువైపోయాయి. ప్రజల తరపున పోరాటం చేస్తాం. అన్ని వర్గాలకు అండగా ఉంటాం" అని బొత్స అన్నారు

# ఈ డేట్ వెనుక అసలు కారణమిదే..



గత వారం రావాల్సిన 'అఖండ 2' విడుదల ఆగిపోవడంతో నందమూరి అభిమానులు ఎంత నిరాశకు గురయ్యారో అందరికీ తెలిసిందే. సరిగ్గా ప్రీమియర్స్ పడాల్సిన టైమ్ లో బ్రేక్ పడటంతో ఆ హైప్ మొత్తం ఒక్కసారిగా చల్లబడినట్లయింది. అయితే ఇప్పుడు సమస్యలు ఓ కొలిక్కి రావడంతో మేకర్స్ మాత్రం ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా, వారం తిరక్కముందే డిసెంబర్ సినిమాను ప్రేక్షకుక ముందుకు తీసుకురావాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇది నిజంగా డ్యామేజ్ కంట్రోల్ కు సరైన నిర్ణయం అని చెప్పవచ్చు. నిజానికి లీగల్ ఇష్యూస్ క్లియర్ అయ్యాక, సినిమాను క్రిస్మస్ రేసులో నిలపాలని నిర్మాతలు భావించారట. కానీ అప్పటికి ఇంకా చాలా రోజులు సమయం ఉండటంతో, సినిమాపై ఉన్న క్రేజ్ తగ్గే ప్రమాదం ఉందని డిస్ట్రిబ్యూటర్లు భయపడ్డారు. 'ఆలస్యం అమృతం విషం' అన్నట్లు, ఇప్పటికే పీక్స్ లో ఉన్న అంచనాలను మరో 20 రోజులు మెయింటైన్ చేయడం కష్టమని భావించారు. అందుకే వేడిగా ఉన్నప్పుడే పని కానిచ్చేయాలని ఫిక్స్ అయ్యారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ ఫైనల్ గా డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు అభిమానుల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించింది. డిసెంబర్ 12నే సినిమా కావాలని సోషల్ మీడియాలో వారు చేసిన హడావిడి, ట్రెండింగ్ చూసి నిర్మాతలు వెనక్కి తగ్గక తప్పలేదు. ఫ్యాన్స్ ఎమోషన్ ను, వారి అగ్రెషన్ ను గౌరవించి రిస్క్ అయినా సరే ఏర్పాట్లు చకచకా పూర్తి చేస్తున్నారు. వారం రోజులు ఆలస్యమైనా, ఇది ఇంకా మంచిదే అని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే ప్రేక్షకుల దృష్టి ఇంకా ఈ సినిమా మీదే ఉంది. ప్రమోషన్స్ ఊపు ఇంకా తగ్గలేదు. ఇప్పుడు మళ్ళీ కొత్తగా పబ్లిసిటీ మొదలుపెట్టాల్సిన అవసరం లేదు. ఉన్న బజ్ ను అలాగే కంటిన్యూ చేస్తూ థియేటర్లలోకి దిగితే ఓపెనింగ్స్ కు ఢోకా ఉండదు. అయితే వారం రోజులు ఆగడం వల్ల వడ్డీల రూపంలో నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్లకు కొంత నష్టం వాటిల్లడం సహజం. యష్ కు పోటీ తప్పేలా లేదే! ఆ నష్టాన్ని కవర్ చేయాలంటే సినిమాకు ఓపెనింగ్స్ భారీగా రావాలి. ఫ్యాన్స్ పంతం నెగ్గింది కాబట్టి, వారు బాధ్యతగా థియేటర్లకు క్యూ కడతారనడంలో సందేహం లేదు. చివరగా డేట్, టైమ్ అన్నీ బాగానే సెట్ అయ్యాయి కానీ.. అసలు విషయం కంటెంట్ లోనే ఉంది. ఇన్ని మలుపులు తిరిగాక వస్తున్న ఈ సినిమాకు 'పాజిటివ్ టాక్' రావడం చాలా ముఖ్యం. టాక్ గనక ఏమాత్రం తేడా కొట్టినా ఈ కష్టమంతా వృథా అవుతుంది. అదే బొమ్మ అదిరిపోయిందని టాక్ వస్తే మాత్రం, ఈ వారం రోజుల లేట్ ని ఎవరూ గుర్తుపెట్టుకోరు. బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల జాతర జరగడం ఖాయం.

# యష్ కు పోటీ తప్పేలా లేదే!



సినీ ఇండస్ట్రీలో రిలీజ్ డేట్ల సమస్య రోజురోజుకీ పెద్దదై పోతుంది. ఇండియన్ సినిమా స్థాయి ప్రపంచవ్యాప్తంగా పెరిగిన నేపథ్యంలో దర్శకనిర్మాతలు ప్రతీ సినిమాను చాలా భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. దీంతో ఖర్చు ఎక్కువైపోతుంది. ఖర్చు ఎక్కువవడంతో సోలో రిలీజ్ దక్కితే తప్పించి సినిమాలకు మంచి ఓపెనింగ్స్ దక్కడం లేదు. ఈ నేపథ్యంలోనే పెద్ద సినిమాలన్నీ ఎప్పుడూ సోలో రిలీజుల కోసం ప్రయత్నిస్తూ ఉంటాయి. వేరే సినిమాలతో క్లాష్ పెట్టుకుని తమ సినిమాకు వచ్చే ఓపెనింగ్స్ ను తగ్గించుకోవాలని ఏ నిర్మాతా అనుకోరు. అందుకే వీలైనంత వరకు అందరూ పోటీకి చాలా దూరంగానే ఉంటారు. ఇక అసలు విషయానికొస్తే వచ్చే ఏడాది మార్చిలో రెండు భారీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద క్లాష్ కు సిద్ధమవుతున్నాయి. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ వారం లోపే రూ.150 కోట్లు కలెక్ట్ చేసిన దురంధర్ అవే యష్ టాక్సిక్, రణ్‌వీర్ సింగ్ దురంధర్2. రీసెంట్ గా రిలీజైన దురంధర్ ఎలాంటి అంచనాల్లేకుండానే వచ్చి వారంలోపే రూ.150 కోట్లు కలెక్ట్ చేయడంతో ఈ సినిమా సీక్వెల్ కు మంచి డిమాండ్ ఏర్పడింది. పైగా సినిమా క్లైమాక్స్ లో దురంధర్2 నెక్ట్స్ ఇయర్ మార్చి 19న రిలీజ్ కానుందని అఫీషియల్ గా వేశారు. రిలీజ్ కు మరో 100 రోజులే ఉండటంతో నిర్మాతలు కూడా దానికి తగ్గట్టు అన్నివిధాలుగా ఏర్పాట్లు కూడా చేస్తున్నట్టు తెలుస్తోంది. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ టాక్సిక్ తో దురంధర్2 క్లాష్ అయితే అదే రోజున యష్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీని కొన్ని నెలల కిందటే అనౌన్స్ చేశారు. అయితే మార్చి 19 నుంచి టాక్సిక్ వాయిదా పడుతుందని వార్తలైతే వస్తున్నాయి కానీ మేకర్స్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో చెప్పిన డేట్ కే వస్తామని చాలా కాన్ఫిడెంట్ గా చెప్తున్నారు. అయితే దురంధర్2 ఆ రోజే కావాలని తమ సినిమాను రిలీజ్ చేయడానికి రీజన్ లేకపోలేదు. వాస్తవానికి ఆ రోజున సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లవ్ అండ్ వార్ రిలీజవాలి కానీ అది వాయిదా పడటంతో ఆ డేట్ ను వాడుకోవాలని రణ్‌వీర్ సింగ్ భావిస్తున్నారట. మరి ఇలాంటి పరిస్థితుల్లో మేకర్స్ పోటీకి వెళ్తారా లేక ఎవరో ఒకరు కాంప్రమైజ్ అవుతారా అన్నది చూడాలి.

# 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్

కలర్ ఫోటో డైరెక్టర్ .. అదేనండీ దర్శకుడు సందీప్ రాజ్ గురించి అందరికీ తెలిసిందే. ఫస్ట్ మూవీతోనే ఆయన నేషనల్ అవార్డు గెలుచుకున్నారు. ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించారు. మొదట్లో షార్ట్ ఫిల్మ్స్ తీసిన సందీప్ రాజ్.. ఆ తర్వాత కలర్ ఫోటోను రూపొందించారు. ఆ సినిమా ఓటీటీలో విడుదలై సూపర్ హిట్ గా నిలిచింది. కరోనా లాక్ డౌన్ కావడంతో ఓటీటీకే పరిమితమైన ఆ మూవీతో సందీప్ రాజ్ టాలీవుడ్ లో మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత గుడ్ లక్ సఖి, ముఖచిత్రం వంటి చిత్రాలకు రైటర్ గా వర్క్ చేశారు. సీతారామంతోపాటు వివిధ సినిమాల్లో నటుడిగా కనిపించారు. ఇప్పుడు మోగ్లీ మూవీని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ అయితే దాదాపు ఐదేళ్ల గ్యాప్ తర్వాత దర్శకుడిగా రెండో సినిమా చేస్తున్నారు సందీప్ రాజ్. యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. డిసెంబర్ 12వ తేదీన విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రమోషన్స్ చేపట్టి మూవీపై ఆసక్తి రేపారు. కానీ ఇప్పుడు మోగ్లీ రిలీజ్ విషయంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే డిసెంబర్ 12న అఖండ 2: తాండవం సినిమా రానున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో మోగ్లీని వాయిదా వేయాలనే యోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. దీంతో డైరెక్టర్ సందీప్ రాజ్ తాజాగా సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. యష్ కు పోటీ తప్పేలా లేదే! "కలర్ ఫోటో, మోగ్లీ సినిమాలకు బహుశా నా బదులుగా మరొక దర్శకుడు తీసుంటే బాగుణ్ణు అని ఇప్పుడు అనిపిస్తుంది. రెండు సినిమాలు తమ వృత్తి కోసం ఏదైనా చేయగల కొంతమంది ఉత్సాహవంతులైన వ్యక్తులచే రూపొందాయి. రెండు చిత్రాల మధ్య కామెన్ పాయింట్స్ ఇవే" అంటూ సందీప్ రాజ్.. సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. "1. ప్రతిదీ బాగానే జరుగుతున్నట్లు అనిపించినప్పుడు, వాటి రిలీజ్ ల విషయంలో ఊహించని ఆటంకాలు ఎదురయ్యాయి. 2. రెండోది నేను.. అయితే నేనే దురదృష్టవంతుడినేమో. నేను కూడా అదే బ్యాడ్ లక్ అనే ఫీల్ అవ్వడం ప్రారంభించాను. దర్శకత్వం: సందీప్ రాజ్ అనే టైటిల్ ను వెండి తెరపై చూడాలనే నా కల రోజురోజుకూ కష్టం అవుతోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. "బహుశా సిల్వర్ స్క్రీన్ నన్ను ద్వేషిస్తుందని అనుకుంటున్నాను. రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, మారుతి, భైరవ సహా మరెందరో డెడికేషన్ ఉన్న వ్యక్తుల హార్డ్ వర్క్ తో మోగ్లీ మూవీని నిర్మించారు. కనీసం వారి కోసమైనా మోగ్లీ మూవీకి అన్ని మంచి జరగాలని నేను నిజంగా ఆశిస్తున్నాను" అంటూ సందీప్ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన పోస్ట్ నెట్టింట వైరల్ గా మారడంతో.. అనేక మంది నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు.



# కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే..

టాలీవుడ్ లో రాజమౌళితో సినిమా చేయాలని కోరుకోని హీరో ఉండరు. ఆయనతో సినిమా అంటే గ్లోబల్ ఇమేజ్ గ్యారెంటీ. కానీ ఆ క్రేజ్ వెనుక హీరోలు పడే కష్టం అంతా ఇంతా కాదు. అవుట్ పుట్ కోసం నటీనటులను పిండేస్తారని, పర్ఫెక్షన్ కోసం చుక్కలు చూపిస్తారని రాజమౌళికి ఇండస్ట్రీలో ఒక పేరుంది. గతంలో ప్రభాస్, ఎన్టీఆర్, చరణ్ వంటి హీరోలు కూడా జక్కన్న పెట్టే పని గురించి సరదాగా భయపడుతూనే చెప్పారు. ఇప్పుడు ఆ వంతు సూపర్ స్టార్ మహేష్ బాబుకి వచ్చింది. వారణాసి సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ ప్రస్తుతం వస్తున్న వార్తలు చూస్తుంటే మహేష్ బాబు వారణాసి సినిమా కోసం తన కెరీర్ లోనే ఎప్పుడూ పడనంత కష్టపడుతున్నట్లు అర్థమవుతోంది. దానికి కారణం సినిమాలో ఉన్న పాత్రలే. బయట ప్రచారం జరుగుతున్నట్లుగా ఈ సినిమాలో మహేష్ బాబు ఏకంగా 5 విభిన్న అవతారాల్లో కనిపించబోతున్నారట. రాముడు, రుద్ర పాత్రలతో పాటు మరో మూడు గెటప్స్ కూడా ఉన్నాయని ఇన్ సైడ్ టాక్. అసలు ఇన్నేళ్ల కెరీర్ లో మహేష్ బాబు ఎప్పుడూ ద్విపాత్రాభినయం కూడా చేయలేదు. అలాంటిది ఇప్పుడు ఏకంగా 5 పాత్రలు అంటే మాటలు కాదు. ఒక్కో పాత్రకు ఒక్కో బాడీ లాంగ్వేజ్, వాయిస్ మాడ్యులేషన్ చూపించాలి. ఒక్క పాత్ర ఉంటేనే వంద టేకులు తీసుకునే రాజమౌళి, ఇప్పుడు 5 పాత్రలంటే మహేష్ ను ఇంకెంత కష్టపెడతారో అని ఫ్యాన్స్ సరదాగా చర్చించుకుంటున్నారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ ముఖ్యంగా ఈ 5 గెటప్స్ కోసం మహేష్ ఫిజికల్ గా కూడా చాలా మారాల్సి వస్తోంది. ఇప్పటికే రుద్ర లుక్ కోసం జుట్టు పెంచి,



కండలు పెంచి కొత్తగా తయారయ్యారు. రాముడి ఎపిసోడ్ షూటింగ్ కూడా పూర్తయ్యిందని అంటున్నారు. మిగిలిన పాత్రల కోసం ఇంకెన్ని మేకోవర్లు చేయాలో, ఇంకెంత కసరత్తు చేయాలో ఆ జక్కన్నకే తెలియాలి. మహేష్ బాబుకి ఇది నిజంగా ఒక బిగ్గెస్ట్ ఛాలెంజ్ అనే చెప్పాలి. అయితే ఆ మాత్రం కష్టం లేకపోతే కిక్ ఉండదు కదా. దాదాపు వెయ్యి కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న గ్లోబల్ ప్రాజెక్ట్ ఇది. ప్రపంచం మొత్తం ఈ సినిమా వైపు చూస్తోంది. అందుకే రాజమౌళి ఎక్కడా రాజీ పడటం లేదు, మహేష్ కూడా దర్శకుడు చెప్పింది తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ఆ ఐదు గెటప్స్ లో వేరియేషన్స్ చూపించడానికి నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు. ఏదేమైనా జక్కన్న చేతిలో పడ్డాక ఎంతటి స్టార్ హీరో అయినా కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే. ఆ పని రాక్షసుడు పెడుతున్న ఈ కష్టం రేపు స్క్రీన్ మీద అద్భుతంగా మారుతుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ 5 అవతారాల వెనుక ఉన్న అసలు మ్యాజిక్ ఏంటో తెలియాలంటే మాత్రం కొన్నాళ్లు ఆగాల్సిందే.

# కోర్టు క్లియరెన్స్.. డేట్ కూడా ఫిక్స్ అయినట్లే..

కానీ ఇప్పుడు ఆ టెన్షన్ మొత్తానికి తెరపడింది. బాలయ్య ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకునే గుడ్ న్యూస్ వచ్చేసింది.



నందమూరి బాలకృష్ణ అభిమానులు గత కొన్ని రోజులుగా చాలా కన్ఫ్యూజన్ లో ఉన్నారు. తమ అభిమాన హీరో సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటే, సరిగ్గా విడుదల సమయంలో కోర్టు కేసులు, వాయిదా వార్తలు వారిని తీవ్ర నిరాశకు గురిచేశాయి. డిసెంబర్ 5న రావాల్సిన సినిమా ఆగిపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆవేదన అంతా ఇంతా కాదు. కానీ ఇప్పుడు ఆ టెన్షన్ మొత్తానికి తెరపడింది. బాలయ్య ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకునే గుడ్ న్యూస్ వచ్చేసింది. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ ఎరోస్ సంస్థతో ఉన్న ఆర్థిక వివాదాల కారణంగా సినిమా విడుదలపై సందిగ్ధత నెలకొన్న విషయం తెలిసిందే. అయితే నిన్నటి నుంచి జరుగుతున్న చర్చలు సఫలమయ్యాయి. నిర్మాతలు, ఎరోస్ సంస్థ మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలన్నీ క్లియర్ అయ్యాయి. ఈ విషయాన్ని మద్రాస్ హైకోర్టు పరిగణలోకి తీసుకుని సినిమా విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. దీంతో సినిమాకు ఉన్న అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. ఇక అసలు విషయానికి వస్తే.. సినిమా కొత్త విడుదల తేదీని లాక్ చేసినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 12న 'అఖండ 2' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకు వచ్చే ఆలోచనలో ఉన్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఈరోజు రాత్రి కల్లా వచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ 5 మిస్ అయినా, వారం తిరిగేలోపే 12న వస్తుండటంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఏంటంటే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ ఎత్తున పెయిడ్ ప్రీమియర్స్ వేయడానికి ప్లాన్ చేస్తున్నారు. దీని కోసం రెండు రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తీసుకుని, డిసెంబర్ 11 రాత్రి నుంచే షోలు మొదలుపెట్టే ఆలోచనలో ఉన్నారు. అంటే రిలీజ్ డేట్ కంటే ముందే బాలయ్య జాతర మొదలవ్వబోతోందన్నమాట. అయితే సడన్ గా డేట్ ఫిక్స్ అవ్వడం వల్ల ఓవర్సీస్ మార్కెట్ లో అనుకున్నంత భారీ రిలీజ్ దొరక్కపోవచ్చు. అక్కడ థియేటర్ల అడ్జస్ట్మెంట్ కష్టమవ్వచ్చు. కానీ ఒక్కసారి సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే మాత్రం లెక్కలన్నీ మారిపోతాయి. మార్కెట్ లో మాత్రం బాలయ్య బోయపాటి కాంబినేషన్ కు ఉన్న క్రేజ్ వల్ల ఓపెనింగ్స్ అదిరిపోవడం ఖాయం. ఆ మాస్ హిస్టీరియా ముందు ఏదీ నిలబడదు. తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, బోయపాటి టేకింగ్, బాలయ్య యాక్షన్.. ఈ మూడు గనక మొదటి పార్ట్ లాగే కుదిరితే బాక్సాఫీస్ దగ్గర రాంపేజ్ మామూలుగా ఉండదు. ఇప్పుడు కావాల్సిందల్లా ఒక్కటే.. పాజిటివ్ టాక్. అది గనక వస్తే ఆకాశమే హద్దుగా వసూళ్లు ఉంటాయి. మరి సినిమాకు టాక్ ఎలా ఉంటుందో చూడాలి.

# రణవీర్ 'ధురంధర్'.. ఆ డిస్కషన్ ఏంటి?

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్.. రీసెంట్ గా ధురంధర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఆ సినిమాకు ఆదిత్య ధర్ దర్శకత్వం వహించగా.. డిసెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా విడుదలైంది. చాలా ఏళ్ల తర్వాత బీ టౌన్ లో ఎక్కువ నిడివితో వచ్చిన మూవీగా నిలిచింది. రిలీజ్ కు ముందే సినిమాపై ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ అవ్వగా.. మిక్స్ డ్ రెస్పాన్స్ అందుకుంది. కొందరు సినీ ప్రియులు బాగుందని చెబుతుండగా.. మరికొందరు ఓకే యావరేజ్ అంటూ రివ్యూస్ ఇస్తున్నారు. కానీ టాక్ తో సంబంధం లేకుండా భారీ వసూళ్లు వస్తున్నాయి. మూడు రోజుల్లోనే రూ.100 కోట్లు సాధించింది ధురంధర్. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ అయితే ఇప్పుడు సినిమా సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఎందుకంటే క్రిటిక్స్ కు, సపోర్టర్స్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. నిజానికి ధురంధర్ మూవీని కొందరు విమర్శకులు ప్రోపగాండా మూవీ అని చెప్పగా.. మరికొందరు సినీ క్రిటిక్స్ మాత్రం సినిమా బాగుందని, చిత్రాన్ని బాగా తీశారంటూ ఇప్పటికే కొనియాడారు. ఇంకొందరు.. బాలీవుడ్ లో ఓపెన్ కల్చర్ ఎక్కువైందని అభిప్రాయపడ్డారు. దీంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తూ కామెంట్లు పెడుతున్నారు. విమర్శకులను ట్రోల్ చేస్తున్నారు. విమర్శకులు తమ అభిప్రాయాలను వెనక్కి తీసుకోవాలంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమాను బోల్డ్ ప్రెజెంటేషన్ అంటూ ఓపెన్ గా ధురంధర్ మూవీ సమర్థిస్తున్నారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ ఇంతలో ఓ క్రిటిక్.. సినిమాపై వేరే విధంగా రివ్యూ ఇచ్చారు. దీంతో యాక్టర్ పరేష్ రావల్.. ఆమెను ప్రాముఖ్యత లేని వ్యక్తి అంటూ కామెంట్ చేశారు. దీంతో పరేష్ – క్రిటిక్ సంభాషణ వైరల్ గా మారడంతో నెట్టింట భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు పరేష్ కు మద్దతు ఇస్తుండగా.. మరికొందరు తప్పుపడుతున్నారు. పరేష్ ది తప్పుడు ప్రవర్తన అంటూ పలువురు క్రిటిక్స్ మండిపడుతున్నారు. ఆయన ఇప్పటికే నటించిన కొన్ని సినిమాలు ఎగ్జాంపుల్ గా చూపిస్తున్నారు. దీంతో ధురంధర్ చుట్టూ మాటల యుద్ధం నడుస్తోంది. మొత్తానికి సోషల్ మీడియాలో ధురంధర్ కేవలం సినిమాగా మాత్రమే కాకుండా ఒక నేషనల్ డిబేట్ గా మారిందని చెప్పాలి. సినిమా వసూళ్ళ పరంగా కాకుండా డిస్కషన్ల పరంగా వార్తల్లో నిలుస్తోంది!



Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com